# రాధేకృష్ణ! బోల్ ముఖ్‌సే!

గాయత్రి తను కొత్తగా జాయినయిన పనిలోకివేళకి వెళ్లాలని, గోడకున్న అద్దంలో చూస్తూ జుట్టు దిద్దుకున్నది. అద్దం పక్కనే కిటికీ, పక్కింటబ్బాయికి పాత రికార్డు వినటం యిష్టం బాలగంధర్వది, "రాధే కృష్ణ! బోల్ ముఖ్‌సే" వింటున్నాడు. టేప్ చేసుకున్నాడేమో, బాగా వినవస్తున్నది.

గాయత్రికి నవ్వువచ్చింది. "దేవుడు గుర్తు వచ్చాడంటే ఆర్తిలో వున్నాడన్నమాట, పరీక్షపోయి, మళ్ళా అప్పియర్ కావాలేమో! అవే పుస్తకాలు చదువుతూ దేవులాడాలంటే చికాకే అనుకుని జాలిపడింది.

పొరుగు అబ్బాయి రంగా మొదట్లో గాయత్రికి సీనియర్ గాయత్రి ఫస్టియర్ పాసై, అతనికి క్లాస్‌మేటు అయింది. ఆమె పాసై తే అతను తప్పి జూనియరైనాడు, అయినా అతను చింత పెట్టుకోలేదు. గాయత్రి వుద్యోగం తెచ్చుకుని, ఫార్మల్ గా ఇంటర్వ్యూకి వెళ్తున్న రోజున, రంగా పరీక్ష వ్రాయబోతున్నాడు. దోవలో కనబడి, నవ్వుతూ చెయ్యివూపి 'గుడ్ లక్' అన్నాడు.

గాయత్రికి జరగక కాదు జాబ్‌లో చేరింది. తండ్రి యింకా రిటైర్‌కాలేదు. డబ్బు యిబ్బందిలేదు. అక్క మూడో కాన్పుకి వచ్చింది. బావ నేవల్ ఆఫీసర్, కావాల్సిన దానికన్నా యెక్కువే పంపుతున్నాడు అక్కకి.

ఇంట్లో తనను గురించి జరిగే చర్చ వినలేక, తల్లి చూపు లధాటికి తట్టుకోలేక, తప్పించుకోవాలని వుద్యోగంలో చేరింది. చుట్టాలు రాకపోకలూ యెక్కువైనై.

"బియస్సీ అయిపోయిందిగా, ఇంకా చదివిస్తే కలక్టర్ని గాని పెళ్ళాడను అనదూ" అంటుంది మేనక.

"బియిడిలో యిరికించక పోయావుటయ్యా! మునిసిపల్ కమీషనర్ నా స్నేహితుడే. ఆడపిల్లల బళ్ళో పంతులమ్మగా వేయించటానికిక్షణం పట్టేదిగాదు." మాతామహుడు హుందాగా అంటాడు.

పందొమ్మిదేళ్ళకే పట్టభద్రురాలైన గాయత్రిని చూసి 'బాలాంబా! నీ కూతురికి పాలికేళ్ళు నిండలేదూ, నాకు తెలియక అడుగుతున్నానూ, యింకా పెళ్ళిచేయాలనే ఆలోచనలేక ఆపితే, మరింత అందగాడూ చిన్నవాడూ దొరుకుతాడా? నువ్వు మెతక మనిషివి. నా మరిది బెల్లం కొట్టిన రాయిలాగా నోరెత్తకుండా వున్నాడు. గంతకు తగినబొంతను చూసి, ఆ వచ్చతాడు కట్టించమన్నా, అన్నిందాలా గొప్పవాడు కావాలాని గొంతెమ్మ కోరిక లెందుకన్నాను, మనకు తాహతేదీ? అనిగూడా చెప్పి చూశాను.' అని దీర్ఘాలు తీసింది గాయత్రి పెత్తండ్రి భార్య నాగాంబ.

'పేదవాళ్ళం' అని తెలిపే సమయంలో 'మనం' అనికలు పుకోలు తనం వెల్లడిస్తుందామె. భాగ్యవంతులం అని అర్థం వచ్చేట్టు మాట్లాడుతూ 'నేను' అని వత్తిపలుకుంది.

"నేనాసంబంధం చూస్తూ చూస్తూ, ఛస్తే ఒప్పుకోను" అంటుంది. పెళ్ళికొడుక్కి రెక్కాడితేగాని డొక్కాడదంటుంది.

గాయత్రి తండ్రికి, గాయత్రి యూనివర్శిటీలో కెళ్ళి యెమ్మెస్సీ వెలగ బెడతానంటుందేమోనని ముందే భయం పట్టుకున్నది. ఇంకా చదివించాల్సిన మగ బిడ్డలకోసం డబ్బు దాచవద్దూ? కాని గాయత్రి ఫస్ట్‌క్లాస్ పాసైనప్పటినించే, యే శలవులూ వృధా చేసుకోకండా హాబీకింద టైపూ, షార్టుహాండూ నేర్చుకుంటూ, ఆ పరీక్షలు కూడా కానిచ్చింది. నగలలాగా వున్న డిగ్రీలు చూసి వుద్యోగం వెంటనే గాయత్రిని వరిస్తే తండ్రి వూపిరి తీసుకున్నాడు. కాని బాలాంబ కందిరీగలాగా.

"పిల్ల పెళ్ళికెదికి యేళ్లూవూళ్లూ గడుస్తున్నై. లేచిపోక ముందే పెళ్ళి చేయ్యాలని తెలియదూ?" అని రొదబెట్టి మొగుణ్ణి కుట్ట సాగింది.

తెలియకేం? నువు తెలియజెబుతూనే వున్నావు. ఊరికే కూచున్నావా? సంబంధాలు చూడమని కబురొచ్చింది. అన్నాడాయన.

తాను తప్పించుకోటాని కంటున్నాననని భార్య పసిగడుతుందేమోనని, అప్పటికో విశ్వామిత్ర సృష్టిచేసి యెవరియింటి పేరో చెప్పేశాడు.

కూతురు మిసమిసలాడుతూ కనిపిస్తే కట్నం లేకుండా చేసుకుంటానంటాడు అబ్బాయి అని ఆశిస్తూ, బాలాంబ గాయత్రిని రెండు పూటలా కాఫీ ఫలాహారాలతో మేపుతుంది.

పైవారం గాదుగదా, పైనెల పెళ్ళినా, యెవరూ పిల్లను చూడటానికి రాలేదని, తల్లికి కోపమొచ్చి, కూతురు గాయత్రి మొహాన పొద్దున్నే చూరునీళ్ళంటి కాఫీపోసి, ఆఫీసు వేళకి విస్తట్లో పచ్చడిమెతుకులు విదిలిస్తుంది.

చూస్తుండగానే మూడేళ్ళు గిర్రునతిరిగినై గాయత్రి ఒక్కరోజు గూడా నాగాబెట్టకుండా, టంచనుగా వనిలోకి వెళ్ళినందుగ్గాను, కంపెనీవారు గాయత్రిని స్టెనో టైపిస్టుగా ఉద్యోగం ఖాయంచేసి, యింక్రిమెంటు గూడా యిచ్చారు.

గాయత్రి తన సంతోషాన్ని తండ్రికి పంచిపెట్టింది.

ఆరాత్రి భోజనమయాక మంచంమీద కూచుని పొట్టనిమురుకుంటూ తండ్రి, ఇంకనే పోయినా ఫరవాలేదు. ఆ కంపెనీలో పనిచేసేవాడే యెవడో ఒకడు, దాన్ని కావాలని చేసుకుంటాడు. అనుకుంటూ మేనువాల్చాడు.

తల్లిమాత్రం, వోపికున్నప్పుడల్లా, యిల్లునోకొలిక్కితెచ్చి యింట్లో వాళ్ళ మనశ్శాంతిని చేత్తో తుడిచేయటంలో సిద్ధహస్తురాలైంది. తననెవరూ లెక్కజేయటం లేదనీ, యింట్లో అందరికీ

యెండుకు వండి వార్చాలనీ, తోడుకోడలికి పక్షవాత మొచ్చిందని వినగానే, ఆమె నాదుకోవాలని వెళ్లింది.

అక్క బొంబే వెళ్ళిపోయింది, పని అంతా గాయత్రినెత్తి కెక్కింది. శ్రావణమాసం, వానకురవబోయే ముందు ఉక్కా, వానకురిశాక చిటచిటా, చెమటకి వంటికి గుడ్డలతుక్కోటం. అన్నీ భరిస్తూ వరలక్ష్మీ వ్రతం ఆదరా బాదరాకానిచ్చి ఆఫీస్‌కి పరుగెత్తింది గాయత్రి. బస్‌స్టాప్‌కి ఆయాస పడుతూ వస్తే బస్ లేదు. అటూ యిటూ చూస్తూ నిలబడింది.

కొత్త స్కూటర్‌మీదొస్తున్న సుకుమార్, యెండలో మెరుస్తు కనిపించిన గాయత్రిని చూసి, ఫుట్‌పాత్ గట్టుకి కాలానిస్తు స్కూటరాపాడు. చిక్కని క్రాపూ, బక్కపలచనీ ఒళ్లూ, తెల్లని పళ్లూ, నల్లనికళ్ళూ, ఆధునికమైన దుస్తులూ నవ్వుతూ నిలబడి పలకరించాడు.

తను పనిచేసే కంపెనీలోనే, కొత్తగా వుద్యోగంలో చేరిన సుకుమార్‌తో గాయత్రికి అటే పరిచయంలేదు. యేదో మర్యాదకి పలకరిస్తున్నాడనుకున్నది. కర్చీఫ్‌తో మొహం అద్దుకున్నది ఒంటి కతుక్కుని చికాకు గలిగిస్తున్న జాకెట్టునీ పమిటనీ దిద్దుకున్నది.

'నమస్తే! బస్‌రాదివాళ, పోదాం వస్తారా' అన్నాడు స్కూటర్ పట్టుకునే నిలబడివున్న సుకుమార్.

"నమస్తే, యెందుకని బస్‌రాదు? ఆటోలో పోతాలెండి."

ఆదీ లేదివాళ, స్టూడెంట్సు అన్ని వాహనాల్నీ ఆపేస్తు న్నారు, యెక్కండి వెళ్దాం. మొహమాట పడకండి. అంటూ యెర్రని చిగుళ్ళు కనపడేలా నవ్వుతున్నాడు.

చాలా థాంక్స్, మాకింకా యిటువంటివి అలవాటు కాలేదు కొత్తాపాతా గమనించదాయేం? అనుకున్నది.

అవసరానికి పనికివచ్చేవన్నీ అలవాటు చేసుకోవాలి. టైపూ, షార్ట్‌హాండ్ అలవాటు చేసుకునేనాటికి అవీకొత్తవేగా!"

సుకుమార్ స్కూటర్ వదిలివచ్చి గాయత్రి ప్రక్కన నిలబడి కర్చిఫ్‌తో మొహం అద్దుకుంటూ ఆమె వంకే చూస్తుంటే, గాయత్రి అతనివంక చురుక్కున చూసింది. అతన్ని పోత్స హించింది.

పది నిమిషాలు వెయిట్‌చేశారిద్దరూ. అక్కడ లయన్స్ క్లబ్ వేసిన షెడ్డన్నా లేదు. గాయత్రి మరోసారి తలెత్తిచూస్తే, సుకుమార్ దృష్టి తనమీదే వున్నది.

మీరు లేటౌతారేమో వెళ్ళండి. నేనెలాగో వస్తాను.

'నేనిక్కడ నిలబడితే, మీకు యిబ్బందిగా వున్నదా?' అన్నాడు కర్చిఫ్ జేబులోకి తోస్తూ.

పేరుకు తగ్గట్టుంటె కంటిపోతారని చెప్పాను. వస్తున్న చిరునవ్వను దాచేసుకుంటూ అన్నది. చెవిపక్కగా తలలో తురుముకున్న యెఱ్ఱగులాబీ పడిపోయిందేమోనని చేతితో తడిమి చూచుకున్నది. రింగులు కదిలి మెరిసినై.

"పోనీ అట్లా వెళ్ళి కారు పిలుచుకొస్తా" రెంతంగ లేశాడు సుకుమార్.

గాయత్రి పర్సులో చూసింది, పైసలుమాత్రమున్నై.

నయమే, టైమైపోతోంది స్కూటర్‌మీదే వస్తారండి అన్నది స్కూటర్ సీటు వద్దకుపోతూ.

స్కూటర్ వేగం అందుకోగానే - లిపారి, వంటిమీద తేమ ఆరి హాయి అనిపించింది.

సుకుమార్ ఓసారి వెనక్కు చూసి,

'అలవాటు లేదంటిరి, చాలైందే, ఇవాళ నాకు సుదినం' అన్నాడు, తనను అంటకుండా ఒడుపుగా కూచో గలిగిందని చూశాడు.

గాయత్రి నవ్వి, కొంచెం యివతలిగా వుండగానే ఆపేయండి, దిగిపోతాను. మరీ ఆఫీసుముందు దిగితే ఆఫీస్‌లో పెద్ద కలవరం పుట్టిస్తారు అన్నది.

అట్లా మొదలైన వాళ్ల దోస్తీ, వర్షాకాలంలో దానంతటదే పుట్టి, చిగిర్చి, పెరిగి, యెదిగి పోయె, చెట్టు నల్లుకుపోయే పూదీగలాగా, ఒకళ్లమీదొకళ్లకి గౌరవం నమ్మకం కుదురుతూ అల్లుకు పోయింది.

అటువంటి సమయంలోనే, గాయత్రి నలుగురి నోళ్లలో నానసాగింది. ఇంటాబయటా అందరూ గాయత్రిని జపించారు.

తల్లి నోరునొక్కుకుని, యిష్టమూ అయిష్టము కలిసిన స్వరంతో అన్నది. వాడెవరే గాయత్రీ? బిడియం లేకుండా వాడిసైకిలెక్కి వచ్చేస్తున్నావే.

తన కల నిజంగాబోతున్నదా అని చూస్తువుండి పోయిన తండ్రి, వాకిట్లో వాడు వాకిట్లోనించే పోతున్నాడు మనం కులం కుదాయేమమ్మా గాయత్రీ?

ఫామిలీ ప్లానింగుని నిరసించిన అక్క నాలుగో కాన్పుకి యింటికి వచ్చింది. చెల్లెలివెంటబడి వచ్చేవాడిని తేరిపార చూసింది. కుచ్చుల టోపీవాడికోస మేటే గాయత్రీ అల్లుతున్నావు అన్నది సాగదీస్తు.

'పిన్నీ, పిన్నీ' అంటూ తనకొంగు బట్టుకు తిరిగే, అక్క కొడుకు కిశోర్‌ని ముద్దులాడుతున్న గాయత్రి, అక్కను చూసి,

'కాదు. బావకోసం' అని నవ్వింది అక్కకైనా యెదురు చెప్పగలిగానని గర్వపడింది.

"మీనాన్న నీకు పెళ్ళి చేసేట్టులేదు, ఆ స్కూటర్ వాలా చేసుకుంటాదేమో అడుగుదాం, యింట్లోకి తీసుకురావే గాయత్రీ" హైదరాబాదానించి వచ్చి మూడురోజులైనా గడవకముందే, అన్నీ ఆకళింపు చేసుకున్న అమ్మమ్మ అన్నది.

గాయత్రికి రెండవ సంబంధం పట్టుకువచ్చిన నాగాంబ గాయత్రి పెత్తండ్రి భార్య, గాయత్రి అప్పుడే విచ్చలవిడిగా తిరుగుతున్నదని తేల్చేసింది. చేతులు కాలాక ఆకులు పట్టుకునవే గాయత్రీ. వాడినిబాగా ముగ్గులోకి రానిచ్చి వాడిజుట్టు పట్టుకోవాలి అన్నది.

అక్కడినించి లేచిపోతూ గాయత్రి సమాధానం చెప్పింది.

"నేను బజారు మనిషినా? నాకు ముగ్గులు రావు."

ప్రేమకు లోనై అందరికీ లోకువైన గాయత్రిని తమ్ముడు చలపతి మరీ కవ్వించాలని చూశాడు.

"అదేదో నీకే తెలియాలి అక్కా. యే రోడ్డుమీద చూసినా మీ యిద్దరి పేర్లే."

ఇంటర్ పాసు కావటం చాతకాక అవస్థలు పడుతున్న తమ్ముడిని చూసి గాయత్రి నవ్వింది.

'ఓహో! ఈ యేడుగూడా, కాలేజీ పేరుచెప్పి, రోడ్లమీద తిరుగుతూ, గోడలు పరిశీలిస్తున్నావా'

తాను ప్రేమలో పడ్డానని తెలుసుకోలేని గాయత్రి ఆరాత్రి అలిగి అన్నానికి హాజరు కాలేదు.

## 4

సుకుమార్ ప్రాణానికి గాయత్రి నల్లపూస అయింది. ఆఫీస్లో వర్కింగు అవర్స్లో పలకరించినా, సరిగా యింగ్లీష్ రానట్టు, 'యస్' 'నో' అంటుందిగాని, తలెత్తదు.

ప్రేమికుడు సుకుమార్, నిద్రకు వెలియై తానొంటరియై విరహవేదన యిలా వుంటుందని వూహించలేక పోయాడు.

"అడుగులో హంసపాదు, యెప్పుడు, యే సందర్భంలో, యేవిధంగా నొప్పించా శర్మ! గాయత్రిదేవి ప్రసన్నవదనం చూసి యెన్నాళ్లైంది. అసలు ప్రసన్నురాలు యెలా ఔతుందో!" అనుకుంటూ రోజులు భారంగా నెట్టుకొచ్చాడు.

మజ్నూలాగా అయిన స్నేహితుడు సుకుమార్ని చూసి మిత్రులు 'ఖాయిలా పడ్డావా? ప్రేమలో పడ్డావా?' అనడిగారు.

సుకుమారు వెలవెల బోయాడు మాటలకి.

యేదో మెషిన్ పనిచెయ్యటంలేదు, రిపేరుకొచ్చినట్టున్నది చూడమని మేనేజరు ఆజ్ఞ జారీచేశాడు. సుకుమార్ ఆ మెషిన్ని మరింత అధ్వాన్నస్థితికి తెచ్చాడు.

మేనేజరు పత్తికాయలంటి గుడ్లురిమి

'మతి బోయిందా? పని విరమించుకుంటావా?' అన్నారు.

సుకుమార్ బేలలాగా నిలబడితల వంచాడు.

గాయత్రికి ప్రేమలేఖ వ్రాద్దామా అని చూచాడు, కాని చూడకుండా చింపి ముక్కలుచేసి, మరింత బిర్రబిగిసిపోతుందేమో, యేదో యిప్పుడు దూరాన్నించైనా పమిటకొంగైనా కనబడుతున్నది అని పస్తాయించాడు. అసలే తనమీద నిఘా వుంచినట్టున్నారు కోవిడ్స్, ఆలేఖ అపోస్టు డొక్కులోంచి పీకి

నడివీధిలో బిగ్గరగా చదివితే! తన ప్రేమ అభాసుపాలౌతుంది. పోనీ చీకటిరాత్రి తారసిల్లి రెక్కపట్టుకుని, నీకిది ధర్మమా? అని అడిగితే! ముట్టకున్నాని చెప్పతీసుకుంటుందేమో! ఆనాడు స్కూటరు యెక్కటానికి సందేహించింది గాయత్రి. అంత పెద్ద కంపెనీలో మెకానిక్ అయిన సుకుమారుకి, గాయత్రిని సముఖు రాల్ని చేసుకొనే మెకానిజమ్ తట్టలేదు.

టంచన్‌గా, టైమ్‌కి తన పనిపూర్తి చేసుకుని, అనవసరంగా తలొంచుకుని నేలమీదేదో వస్తువు పడిపోతే, వెతుకుతూ పోతున్నట్టు పోతున్న గాయత్రిని చెలికత్తెలు అడ్డగించారు.

'పెళ్ళి చేసుకుందామని ప్రపోజ్ చేస్తే, సుకుమార్ మొహం తప్పించాడా గాయత్రీ! ఫ్రీ లవ్వే బాగుంటుంది అంటున్నాడా' అంటూ కిలకిలా నవ్వారు. వాళ్ళ సుకుమారమైన మొహాలన్నీ సుకుమార్‌లాగే కనిపించి గాయత్రి అడుగులు తడబడినై.

## 3

అసుర సంధ్యవేళ, దిక్కుల యెరుపూ తెలుపూ కలిసి ధూసరవర్ణం వ్యాపిస్తున్నది. చీకట్లు దొంగలల్లే వచ్చేస్తున్నై. పవర్ కట్ వల్ల, యింకా విద్యుద్దీపాలు వెలగలేదు. జనం, అనేక పన్లమీద టౌన్‌లో తిరుగుతూ బస్సుల మీద కెగబడుతున్నారు.

గాయత్రి టికెటు యిచ్చి, జనాని తప్పించుకుంటూ బస్ దిగింది. రెండడుగులేసి స్తంభించి పోయింది, హాండ్‌బ్యాగ్ లేదు. ఇందాక గూడా చేతికి బరువుగా వేలాడుతూనే వున్నది. యెలా పోయిందీ! యెలా సాధ్యం! యెప్పుడు పోయివుంటుందీ!

కండక్టర్ బాగా తెలుసుగనక, ఆత్రుతగా అతనితో అన్నది. కండక్టర్ రెండు దిగేస్థలాల వద్దనిలబడి, దిగేవారినీ యెక్కేవారినీ లాంఛనప్రాయంగా తనిఖీ చేశాడు. లాభంలేక పోయింది. బస్ పాడుపొగ వదుల్తూ, గుంజుకుంటూ, రుంజుకుంటూ పుడాయించింది. దూరాన, కుర్రాడొకడు, రోలు రోకలిలో మందుకూరి గోడకేసి బలంగా కొట్టాడు.

ఆ ధ్వని గాయత్రి చెవులల్లో మార్మోగింది. అంతా చీకటైంది. కాళ్ళలో సీలలూడదీసినట్టు. వేలాడిపోతూ, స్తంభాన్ని ఆసరా చేసుకున్నది నాలుక తడారుతున్నది. గొంతులో యేదో వుండ అడ్డపడినట్టున్నది. మెడమీద చెయ్యి ఆనించుకున్నది. మెడఖాళీ, వళ్ళు చెమట పట్టసాగింది. ఆదుర్దాగా చేతితో మెడంతా తుడుచుకున్నది, గొలుసు చేతికానలేదు.

తమాషాగా పాతరికార్డ్, పక్కింటబ్బాయి తరుచూ వినే రికార్డ్, "రాధే కృష్ణ! బోల్ ముఖ్ సే!" వినిపించ సాగింది గాయత్రికి.

"ఇంట్లో యేమని చెప్పను? అంత దూరం యీ చీకట్లో యెలా వెళ్ళను? భగవాన్! ఇంక పక్కింటబ్బాయిని చూసి నవ్వను."

గాయత్రి స్తంభానికూడా అనుకుని నిలబడలేక, కిందికి జారిపోతున్నది. మరో బస్ వస్తున్నది, లైట్లుపడుతున్నై.

"అట్లా వెళ్ళి, డ్రింక్ తాగి వద్దాం వస్తారా? ఆ డ్రింక్ డబ్బు జవాన్‌కి చెందుతుందిట" పరిచితమైన గొంతు అన్నది.

గాయత్రి మతిబోయినట్టు చూసింది.

'యేదో పోగొట్టుకున్నట్టున్నారే? డబ్బు గాదుగదా?'

గాయత్రి జవాబివ్వలేదు. నిలబడాలని ప్రయత్నిస్తున్నది.

ఇవాళ ఒకటు తేదీగదూ? జీతమంతా చలాగయా? నా కనుభవమే. మనకింకా సిటీలైఫ్ అలవాటుగాలేదు, మనం గూడా డబ్బు కొటేయటం, కాజేయటం, యెగేయటం, నేర్వాలి అప్పుడే సిటిజన్, యేమంటారు?

తను నవ్విస్తున్నాననుకుంటూ మరింత దగ్గరగా వచ్చాడు సుకుమార్. స్తంభానికి జారిపోతున్న గాయత్రిని పట్టుకుని నించోబెట్టాడు. అది 'లయన్స్' క్లబ్‌వారు వేయించిన షెడ్. నాలుగడులు నడిపించి పిట్టగోడమీద కూచోబెట్టాడు గాయత్రిని మొహాన చేతులుంచుకుని యెక్కిళ్ళు పెట్టింది.

"మీ పుసురు కొట్టింది." నవ్వూ, యేడుపూ, కన్నీరూ, పన్నీరూ లాగా కలిసి వచ్చినై చేతులు తీసేసింది.

నిలబడివున్న సుకుమార్, పోనీ అదన్నా తెలుసుకున్నారు. అనేసి నాలిక్కరుచుకున్నాడు.

"అయ్యో! పోయిన చనవు వున్నదనుకుని అనేశాను. తగ్గిపోతున్న రోత యెక్కిపోమగదా" అన్నాడు మృదువుగా.

అక్కడగా వచ్చి ఆగిన సైకిల్‌రిక్షా మాటాడి, గాయత్రిని యెక్కమన్నాడు. మంచి ఫాన్సీషాపు ముందు ఆపించి, దిగమన్నాడు.

అప్పుడే లైట్లన్నీ వెలిగిస్తే, షాపు యజమాని వెలుగుతున్న కొవ్వొత్తిని ఆర్పేసి, సాదరంగా లోపలికిరండి అన్నాడు.

గాయత్రి బల్లమీద కూలబడింది, పక్కగా సుకుమార్ నిలబడి డ్రింక్ యిప్పించండి అన్నాడు. ఫ్రిజ్‌లోంచి డ్రింక్స్ తీసిబల్ల మీదుంచాడు షాపు యజమాని, యేమికావాలో తెలుసుకుని, రకరకాల చేతిసంచీలు గాయత్రి ముందుంచాడు.

డ్రింక్ పూర్తిఅయింది, నచ్చిన చేతిసంచీ పరిశీలించుటమైంది. గుండెల్లో చల్లగా వున్నది. అప్పుడు గాయత్రి సుకుమార్ని పరిశీస్తే సాయిబులాగా వున్నాడు. గడ్డం, మీసం, పారిపోయి చిక్కిపోయిన ముఖం, పల్చని చేతులూ, అతను తన బోసి మెడవంక చూస్తుంటే, గొలుసులేదని చూస్తున్నాడనుకున్నది. నవ్వు తెచ్చుకుంటూ అన్నది.

'అవును గొలుసులుగూడా కత్తిరించేశాడెవడో.'

బిల్ చెల్లించి, బాగ్ అందించి మెట్లు దిగుతున్న సుకు మార్ని కిమ్మనకుండా అనుసరించింది గాయత్రి.

గోల్డ్ కవరింగు నగలు అమ్మే కొట్లోకి దారితీశాడు. గాయత్రి వని నిమిషాలన్నీ చూసి, సన్నని గొలుసు తీసిపట్టు కున్నది

'ఇట్లాగే వుండేది నా గొలుసు. నా స్వంత సంపాదనతో చేయించుకున్నానని గర్వపడేదాన్ని' అన్నది.

మెళ్లో వేసుకోమన్నట్టు తలవూపాడతను.

కోట్లోంచి బయటపడ్డాక, గుండెమీద చెయ్యి వేసుకుని,

'ప్రస్తుతానికా నకలుగొలుసుతో తృప్తి పడతారనుకుం టాను గాయత్రిగారూ, పెళ్ళినాడు, యిద్దరిడబ్బూ కలిపి అసలు గొలుసు కొనుక్కుందాం యేమంటారు.' అన్నాడు.

రోడ్డుమీద జనంలో కలిసిపోయి యిద్దరూ పక్క పక్కనే నడుస్తున్నారు. అతను ముందుకి చూస్తుంటే, గాయత్రి అతని ముఖము చూస్తున్నది.

"సరే నంటానుగానీ, యీ నెలంతా మీ కెట్లా?' అన్నదతని వేళ్ళ చివరల నందుకుంటూ.

అతని గుండెలమీదనించి పెద్ద బరువు దిగిపోయినట్టు అయింది. గాలిలో తేలిపోతున్నట్టు ఫీలయ్యాడు. రోడ్డుమీది జనం దేవతలలాగా చూచారు. దీపాలన్నీ నక్షత్రాలలా మిల మిల మెరిసినై. గాయత్రి వంక చూసి అన్నాడు.

'మిమ్మల్ని మునపటి మనిషిని చేయగలిగాను, అంత కన్న యీనెలంతా యింకేంకావాలి? ఇంత తేలిగ్గా యిది జరుగుతుందనుకోలేదు.'

అతని చేతిని వదిలి, పంచిమూత తీసిచూసి గాయత్రి నోరు దెరిచింది. నవ్వూ, బాధా, ప్రేమా, కలిసిన గొంతుతో అన్నది.

"డబ్బును గడ్డిపరకగా చూచేరోజులు కావేయివి. జీతమే ఆధారమని యిదివరకొకసారి నాతో మీరన్నట్టు గుర్తు. ఇదుగో డబ్బు తీసుకోండి" నోట్లు అందుకుంటున్న చేతిని ఆపేశాడు సుకుమార్. మూత బిగించమని సూచించాడు.

అతని కళ్ళలోకి చూసింది. అవి తనను కట్టివేస్తునై. తన కుడిచేతి మణికట్టు మీద అతని వెచ్చని మృదువైన చేయి.

డబ్బు పోగొట్టుకుని, మతి బోగొట్టుకున్నారు మీరు. మనుషుల్ని పోగొట్టుకుని మతి బోగొట్టుకున్నాను నేను. డబ్బు సంపాయించవచ్చు. మనుషుల్ని సంపాదించ గలమా?

ఇతనిని వదలి యివాళ యింటికి వెళ్ళలేనేమో, అనుకున్నది గాయత్రి. మళ్లా యిద్దరూ బస్‌స్టాప్ దగ్గరకి వచ్చేశారు.

"నా బస్సదుగో, యెనిమిది దాటిందేమో, వెళ్లనా?" అన్నది. బస్ యొక్క పక్కసీటులో కూచున్నది గాయత్రి. సుకుమార్ నవ్వుతూ అన్నాడు.

'జాగర్తగా యింటిని చేరగలరా? తోడు రానా?'

బెస్త స్త్రీల కీచుగొంతుకల మధ్యా, కండక్టర్ యీల ధ్వని లోనూ, బస్‌మీద బాదిన ధ్వనిలోనూ, గాయత్రి, మీ ఋ ణ ం తీర్చుకుంటా ననటం సుకుమార్‌కి వినబడలేదు. కాని బస్ కానించ వున్న తన చేతివేళ్ళ చివరలను తాకటం తెలిసి తలెత్తి చూసేలోపల బస్ కదిలి పోయింది.

హృదయ స్పందనంలో మైమరంచి నిలబడి పోయాడు. స్పృహవచ్చి, గాయత్రి తాకిన వే ళ్ళ ను చూసుకుని, చెంప కానించుకున్నాడు. 'యేమన్నదో, యీపాడు చెవులు వినవైపాయె.' అనుకుంటూ ఇంక గడ్డం తీసేయాలి అనుకున్నాడు.

## 4

గాయత్రీ, సుకుమార్, తమ పెద్దలతో తాము పెళ్లాడబో తున్నట్టు చెపితే, పెద్దలు, అదేదో వినరానివార్త వింటుదేట్టూ, దాని ఫలితం ఘోరంగా వుండబోతున్నట్టూ, తాము పెద్దవై వుండీ దానిని ఆపకబోతే బాగుండదనట్టూ, ఆపటం తవిధ్యుక్త ధర్మమన్నట్టూ మాటాడారు. అంతేగాని పెళ్ళికి అనుమతీయివ్వ లేదు, సహకరించనూ లేదు.

గాయత్రి తండ్రి భోజనం కానిస్తూ జంధ్యం సలికించు కుంటూ, యెటో చూస్తూ అందరికీ వినబడేలాగా అన్నాడు.

"బెంగాల్‌నించి వచ్చాడుట, కులమేదో చెప్పడు. తెలుగు వాడినే అంటాడు. వాడి వుద్యోగం పర్మనెంటుకాదు. దీన్ని నాలుగు రోజులు వాడుకుని, దానిడబ్బు లాక్కుని వదిలేసి యెటో పోతాడు. అభ్యుదయ భావాలుకల వాళ్ళలాగే చేస్తాడు" అన్నాడు.

ఆయన అసలుబాధ గాయత్రికి తెలుసు. మామగారూ, మీ అమ్మాయిజీతం ముద్రశుద్ధిగా మీరు తీసుకోవచ్చు, నేనామెను పోషించగలను. గాయత్రి లేనిదే నేను బతకలేను. అని సుకుమార్ ఆయన కాళ్ళముందు సాష్టాంగ పడలేదు, గాయత్రి ఆరోజల్లా యేడిచింది.

సుకుమార్ ఆత్మీయులు మరో రకంగా తమ అసమ్మతిని వెల్లడించారు. ఢక్కా యూనివర్సిటీ ప్రొఫెసర్ గారమ్మాయిని చేసుకుంటామని మాటిచ్చి వస్తిమి. కాందిశీకుల మైతేదేం? మళ్లా బంగ్లాకి వెళ్ళిపోయే వుద్దేశంతో వుంటిమి. ఈ ఆంధ్రులు పొగరుబోతులు. ఆ గాయత్రి తనవాళ్ళను వదిలి మనతో రారు. మనం బెంగాలీల కిందే లెక్క. బెంగాలీ అమ్మాయినే చేసుకుందాం? యేదో మునిపోతున్నట్టు నీకి తొందరేమిటి? యేళ్లు మీరిపోతున్నవా? అన్నారు.

సుకుమార్ చెవిటివాడల్లే, మతిబోయినవాడల్లే చూశాడు. ఆఫీస్‌నించి యింటికి రాబుద్ధి గావటంలేదు. అన్నంపెట్టి తల్లి యేదోనసవల్ల నిద్ర చెడిపోతుంది. మరింక నిద్రరాదు. పిలిస్తే పలకడు.

అతనిగోడు వినేవారెవరూ అతని కందుబాటులో లేరు.

'రాళ్ళకూ, పరాకన్నా చెప్పుకోవచ్చేమోగాని, మనుషులతో చెప్పుకొనిస్తారా? విగ్రహారాధన యెంత మంచిదీ?" అనుకుంటూ రాధాకృష్ణుల పాలరాతి విగ్రహాలముందు, తన మనోవేదన వెళ్ళబోసుకున్నాడు. వాళ్ళిద్దరూ అతనికేదో మార్గం సూచించి వుండాలి. తన ప్రయత్నం తను చేసుకున్నాడు.

పదిహేనురోజులు పదిహేను యుగాలుగా గడిచినై. కంపెనీవారు సుకుమార్ని, గాయత్రినీ, కలకత్తా హెడ్డాఫీస్కి బదిలీ చేశారు. ఫేర్వెల్ పార్టీలో సుకుమార్ తాను గాయత్రిని పెళ్ళి చేసుకుంటున్నట్టు చెప్పి, మరునాడు తాను పెద్ద పార్టీ యిచ్చి, గ్రూప్ ఫొటోకి రమ్మని మిత్రులనీ, మేనేజరు గార్ని ఆహ్వానించాడు. మేనేజరుగారు చమ్కీదండలు తెపించి, పెళ్ళికొడుకుచేత పెళ్ళికూతురు మెడళ్ళోనూ, పెళ్ళికూమారుచేత పెళ్లికొడుకు మెళ్ళోనూ వేయించారు. అందరూ చప్పట్లుకొట్టి స్టేషన్లో సెండాఫ్ యివ్వటానికి వచ్చారు. ఒకచేత్తో సూట్ కేస్ రెండో చేత్తో గాయత్రినీ పట్టుకుని హౌరా ఎక్స్ప్రెస్ యెక్కిన సుకుమార్, తమ బెర్త్ నిండా యెక్కి చోటు లేకుండా చేసిన ప్రెజెంట్సు చూసి గబగబా రైలు దిగివచ్చాడు. కరచాలనం, కౌగలింతలు, అప్పగింతలూ ఎక్సైటింగా జరిగినై.

# 5

కలకత్తా సిటీలైఫ్, కొత్త కాపురం యెంత బాగుండబోతున్నయ్యోనని గాయత్రి తీయని కలలు కన్నది.

కలలన్నీ కల్లలైనై. పెళ్ళికి రాలేదు, పెద్దవై యుండీ ఆశీర్వచనం యివ్వలేదు. ప్రోత్సాహమివ్వలేదు. భవిష్యత్తు అంధకారంగా వుంటుదన్నారు. అటువంటి ఆత్మబంధువులు, పుట్టలోపాములల్లే ఒక్కొరొక్కరుగా, కలకత్తా మహాపట్నాన్ని చూడాలనే మిషతో వచ్చి, శిక్ష వేస్తారని గాయత్రిగానీ, సుకుమార్‌గానీ అనుకోలేదు. వచ్చినా, చలికాలంలో డాల్డా పేరుకున్నట్టు, ఆ చిన్ని యింట్లో యిరికిరికి పేరుకుపోతారనుకోలేదు. ఆ బందుగులు, నెయ్యి కరగబెట్టి ఒంపుకున్నట్టు, గాయత్రి యేపాటి వోరిమి వున్నదోనని ఆశీరిమని వాడు కున్నారు. అది చాలక, డబ్బూ మనశ్శాంతీగూడా ఖర్చు చేయించ సాగారు.

యేదోలే సంసారమన్న తరవాత ఒడిదుడుకులు వస్తూ వుంటై మొదటిసారి వచ్చారు, తరుచూ రాబోయినారా, పెద్దపండగ దీపావళి వసున్నది, యెవరిళ్ళకు వాళ్ళు వెళ్ళిపోరా అనుకున్నది గాయత్రి. ఆఫీస్‌కి టైమ్‌కి వెళ్లాలి, మాట పడటం యిష్టంలేదు, చుట్టాలు యేదో యింతవండి పళ్లెంలో వడేయరు. సైగా సాధింపు.

సుకుమార్‌కి పనియెక్కువైంది. ఇతరవూళ్లలో వున్న బ్రాంచీలకి గూడా పంపుతున్నారతన్ని. కంపెనీ వారిని

మెప్పించి యింక్రిమెంటు సంపాయించాలని సుకుమార్ విసుగులేకండా చలాకీగా పనిచేస్తున్నాడు. గాయత్రికి అందగాడు అందినా ఆమె చెప్పేది అతని చెవిలో దూరటంలేదు.

సుకుమార్ వేపు వారు, కొడుక్కీ కోడలికీ కలిపి దాదాపు సెలకి వెయ్యిపైనే రాబడి వుంటుందని గూడా వూహించారు. పెళ్లి చేసుకుంటా మంటే యేదో అనాడు వాళ్ళ మంచికే అడ్డు చెప్పాము, మాకు పగా? ఇవాళ పల్లెత్తు మాట అంటున్నామా? యెంతో సఖ్యంగా సభ్యతగా, పెద్ద మనుషుల్లాగా మసులుకోటం లేదా? అంటారు.

గాయత్రి వేపువారు, రాకరాక వస్తిమి, యిక్కడే వుండి పోవచ్చామా? సంపాదించేదంతా తెచ్చి చేతులోపోసే పిల్లను, మామీద మనసు విరిచి, తెచ్చేసుకున్నాడు. కన్నబిడ్డమీద మా ప్రేమ యెక్కడికి పోతుంది? అంటూ కూతురికీ అల్లుడికీ చేస్తున్నట్టు రకరకాల వంటకాలు చేసి తింటూ నవ్వుకుంటూ తిరగ సాగారు.

"అమ్మాయ్! గాయత్రీ! పండక్కేం జేయమన్నావే? నాది పాతకాలపు వంట, అరిశలూ, పూరెలూ పూర్ణాలేగా, మీ ఆయన కేమిష్టమో మాకు తెలియదు. రసగుల్లాలో, బాసుందో అవేమిటో నాకు పేర్లుగూడా సరి రావు, అవి హోటల్‌నించి తెప్పిస్తే బాగుంటాయేమో, పోనీ మంచి వంటవాడిని యింటికి పిలిపించుకోండి, చౌకలో చాలా పదార్థం తయారౌతుంది, నలుగురికి పెట్టుకోవచ్చు." అని తల్లి వుచిత సలహా పారేసింది.

గాయత్రి అత్తగారికి ఆస్థ్మా వుధృతంగా వున్నది. పెద్దమ్మకు సేవ జేస్తానంటూ వచ్చిన జయశ్రీ, గాయత్రికి అడబడుచు అవుతుంది, సరాగమాడింది.

"ఈయేడు నీకు పండగ హడావుడితోబాటు, పిల్లలసందడి గూడా అమిరింది గాయత్రి వదినా! అదృష్టవంతురాలివి, నీకైతే దుడదుడా సంతానం కలుగలేదనుకో. నీకన్న చిన్నదానినా" అంటూ, తన పెద్దమ్మ వీపుమీద రాస్తూ, తననూ, తన పొట్టనూ చూసుకుని, చిరునవ్వులు చిందించింది, నాకప్పుడే నలుగురు పిల్లలు, అయిపోయిందా, ఊఁహుఁ. నాలుగోనెల వచ్చేసింది వదినా. ఈమాటు కాన్పు మా సుకుమార్ అన్నయ్యే గట్టెక్కించాలి, నాకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్ చేయించవూ వదినా? మా ఆయనకు నాజూకులు తెలియవు. సుకుమార్ అన్నకు పిల్లలను కనకుండా వుండే పద్ధతులు తెలుసు. మా ఆయన క్కూమ చెప్పమనవూ"

గాయత్రి అలాగే, అలాగే అంటూ ఆఫీస్‌కి బయలుదేరింది చేతికి వాచీ పెట్టుకుంటూ యింటి మెట్లు దిగుతున్నది. తండ్రి యెదురుగా నిలబడ్డాడు.

'అమ్మా! యిల్లు రిపేర్లకొచ్చింది. నేను వెళ్లి బావు జేయించి వస్తాను. వీళ్లనిక్కడే వుండనీ, పండగా వెళ్ళిపోతుంది, కలకత్తా చూడటమూ అయిపోతుంది. అత్తయ్యా, బాబాయీ, యెన్నడూ యిల్లు వదిలి వచ్చినవాళ్ళు గాదు. యేదో నువ్వ

వుద్యోగవస్థురాలువని వచ్చారు. నీ అత్తవారికి, వాళ్ళిద్దరూ పల్లెటూరిగబ్బిలాయిల్లే కనబడుతున్నట్టున్నారు. వాళ్ళ తాహతు వీళ్ళకేం తెలుసూ? మాట మిగలకుండా చూడాలి నువ్వు, వస్తామరి. రైలుచార్జికి సరిపడ లేదు.' అని గొణికాడు.

గాయత్రి హేండ్‌బాగ్ తీసి చూసింది యాభై వున్నది. ఆనోటు యిచ్చేసి తలొంచుకుని వెళ్ళిపోయింది.

కూతురు కంటికి తాను ఆనటంలేదనీ, తండ్రి అనేగౌరవం వుంటే నూరునోటు యివ్వదా అనుకుంటూ స్టేషన్ వేపు పరుగెత్తాడాయన.

సరదాలన్నీ చంపుకుని, అవసరానికి వుంటై అని, బాంకులో వేసుకున్న రెండువేలూ, పండగవేల మార్చటానికి గాయత్రి ఖర్చు చేయక తప్పిందిగాదు. కొత్త బట్టలూ, సినిమాలూ, పిండి వంటలూ, పూజలూ జరిగినై.

ఇంకా యింటి ఖర్చున్నది. రోజూ పాలసీసాలకీ, కాల్ గ్యాస్‌కీ, కూరలూ, మందులూ వీటన్నిటికీ అప్పు చేయాలా అని ఆలోచిస్తూ గాయత్రి పడక గదిలో మంచంమీద పడుకుని వున్నది. మనసంతా చికాకుగా వున్నది, శరీరం బడలి వున్నది.

అటువంటి సమయంలో సుకుమార్, ప్రేమ ఒలకబోస్తూ, తమాషాగా నవ్వుతూ వచ్చి మంచంమీద కూచుని, గాయత్రి

మీదికి వంగి ముద్దులు కురిపించబోయాడు. అతన్ని ప్రేమ వివాహమాడిన గాయత్రి, ఆ సంగతి మరిచిపోయి, రాక్షస వివాహమాడినట్టు, మీదనించి తోసేసి, విదిలించికొట్టి, లేచిపోయి గోడకానుకుని నిలబడి, చేతులు వెనక ఆనించుకున్నది. సుకుమార్ అదేమీ అర్ధంగానట్టు, అమాయికంగా చూశాడు. ఏమటీ కథ? అన్నట్టు తలూపాడు.

గాయత్రి ముద్దుగా, ముగ్ధలాగా చూస్తూ, చేళ్ళ వంక చూసుకుంటూ అర్ధంలేని నవ్వు నవ్వుతూ అన్నది

"మనం పొరపాటు చేశామండీ సుకుమార్‌గారూ, మన మధ్య శరీరాకర్షణ తప్పితే ప్రేమలేదు ద్వేషాలేదు పార్టియిచ్చుకుని, యీ సిటీకి బదిలీఅయి వచ్చినప్పుడు, నా పోదే మీకు గిట్టటంలేదంటే ఆశ్చర్యంలేదు, యింటిసంగతసలే పట్టించుకోటం లేదంటే, యిప్పుడా శరీరాకర్షణ గూడా లేదన్న మాటేగా?"

మంచంమీద చేతులాన్చి, ఆమెవేపు తిరిగి కూచునివున్న సుకుమార్, నల్లగా నిగనిగలాడే ఒత్తైన క్రాపుమీద దీపం వెల్తురు పడి మెరుస్తుంగా, తాంబూల సేవనంవల్ల యెర్రబడిన పెదిల మధ్యగా తెల్లని పళ్ళు కనబడేటట్టు నవ్వుతూ తలవూపుతూ అన్నాడు.

'అవుననుకోండి గాయత్రిగారూ! అందుకనీ అర్ధరాత్రప్పుడేం జేయమని మీ సలహా?'

గాయత్రి నేలవేపు చూస్తూ అన్నది "వేరేవేరే వుందాం"

'కలిసి వున్నామా? నా బోర్డింగు అండ్ లాడ్జింగు కింద, మీవాళ్ళు నేర్పుగా నాచేత ఖర్చుచేయిస్తూనే వున్నారు. హోటల్ భోజనం యింతకంటె బావుండ వచ్చిందా, హోటల్ వాడింత కంటె తక్కువచార్జి చేయబోయాడా అని సరిబెట్టుకున్నాను.' అంటూ అతను నవ్వేనవ్వు హేళనగా కనబడి గాయత్రివళ్లు మండిపోయింది. కాని అతను ఆపలేదు.

"అది మంచితనం కాదంటా? లేక మీవదగ్గదిలో దూరి మీకిబ్బంది కలిగించానా? మానభంగం జరిగిందా? మీరిట్లా అర్ధరాత్రి పడగ్గదిలోంచి గెంటెస్తే యిప్పుడు నన్నే ఆ డ ది ఆదరిస్తుంది." అంటూ నవ్వటం ఆపేశాడు. సీరియస్‌గా చూశాడు. గాయత్రికి భయం వేసింది. కళ్లు పెద్దవై వై తల తిరగసాగింది. వాంతి అయ్యేట్టున్నది.

"మీ జీతం నాజీతంకంటే యెక్కువనిగూడా గుర్తున్నది. క్రియారూపంలో చెపుతూనే వున్నారు ఇంటి ఖర్చంతా మీరొక్కరే భరిస్తుంటిరి. రేపు మీవడగ్గదిలోచ్చి మీ మంచంమీద కూచుంటే చెప్పుదీసుకొట్టండి" అంటుందగా అతని వళ్లుబాగా వేడెక్కింది. లేచి ఆమె వేపు వెళ్లాడు.

అతనిచూపు ఆ మాటలవాడీవల్ల గాయత్రి తలలోని రక్తమంతా దిగిపోయింది. మొహం పాలిపోయింది. కొట్టడానికి వస్తున్నాడనుకున్నది. రక్తదానం చేసిన మనిషిలాగా, నిలబడలేక, నోటిమీద చెయ్యి వుంచుకుంటూ గోడకి జారిపోయింది. అతను లైటు తీశాడో, లేక తన కళ్ళు చీకట్లు కమ్మినయ్యో అర్థంగాలేదు. అతన్ని యెదిరించే శక్తి యింకలేదనుకున్నది.

మళ్లా తెలివి వచ్చేప్పటికి మంచంమిదున్నది. సుకుమార్ లేడు. తెల తెలవారుతున్నది. చీరా చాకెట్టూ దిద్దుకుని లేచింది అద్దంలో చూసుకుని, తల దువ్వుకున్నది. ఆదివారమని గుర్తు వచ్చింది. ఆఫీస్‌తొందరలేదు. హీటర్ స్విచ్ ఆన్ చెయాలని బాత్‌రూమ్‌లోకి వెళ్ళింది. పెద్ద వాంతి అయ్యింది.

ఆదివారం, సోమవారం, భారంగా గడిచిపోయినై. సుకుమార్ ఇంటికిరాలేదు. భోజనమెక్కడో, నిద్రయెక్కడో! అతని నవ్వు ముఖం చూసి రానివ్వనివారెవ్వరు? "ఈ కలకత్తా మహా పట్నంలో యెక్కడని వెతకను? యెవరికి ఫోన్ చేయను? యెవరికి యేమని చెప్పుకోను; ఆఫీస్‌కి గూడా రాలేదే? రిజైన్ చేశాడా? అట్లా అయినా నెలముందు నోటీస్ యివ్వాలే? యాక్సిడెంటు జరగలేదుగదా?" అని పరిపరి విధాల పోయే మనసును చిక్కబట్టుకున్నది గాయత్రి.

రోజులు యుగాలైనై: గాయత్రి నడిచి యింటికి వస్తూ 'భగవంతుడా! నేరక యెదిరించాను సుకుమార్ని. అంత నాజూకైన మనిషిలో యింత పట్టుదల వుంటుదని వూహించలేక పోయాను. ఈ చీకటిలోంచి నన్ను బైటపడేయి' అనుకున్నది. నాలుగు రోడ్లకూడలిలో ఫౌంటెన్ నీళ్ళు చిమ్ముతున్నది. మధ్య రాధాకృష్ణుల రాతి విగ్రహలు, వాటిని చూస్తు కుండీ గట్టుమీద కూచున్నది. హోటల్‌వాడు రేడియో తిప్పినట్టున్నాడు. అప్‌కీ ఫర్మాయిశ్ రికార్డ్ తిరుగుతున్నది.

'తెరిమనిసీ దీఖూం, తేరో. క్యాలగీగమా? నహీం కితవా. రాధే కృష్ణ బోల్ ముఖసే.'

గాయత్రికాపాట తన కోరికమీద పెట్టినట్టు తోచింది. అదే మననం చేసుకుంటూ ఇంటికి చేరింది.

ఇంట్లో అడుగుంచగానే తల్లి యెదురుగా వచ్చింది. చాలా నిదానంగా మర్యాదగా మాట్లాడింది.

'గాయత్రీ! అల్లుడు కనబడటం లేదు, భోజనానికూడా వచ్చినట్టు లేదు. మీ అత్తగారి చెల్లెలుట, పడిపోయింది, డాక్టర్ని పిలవాలేమో.'

గాయత్రికి చైతన్యం కలిగింది, కారుకి ఫోన్ చేసింది, వాకిట్లోనే నిలబడి టాక్సీ రాగానే ఆపించింది. అత్తా ఆడడుచూ సాయంతో పిన్నత్తను నర్సింగు హోమ్‌లో చేర్చి వచ్చింది. భోజనం పంపమని అత్తగారన్నది.

మరునాడు ఆఫీస్‌కి బయలుదేరుతూ తల్లికెదురుగా వెళ్ళి, కుర్రాడొస్తాడు నర్సింగు హోమ్‌కి భోజనం పంపాలి అన్నది.

తల్లి తాపీగా మూటాముల్లే సద్దుతున్నది. తండ్రి వైరిచ్చాడుట, ఆ కాగితం అందించింది. అర్జంటుగా అందర్ని పంపేయమన్నాడు. గాయత్రి మొహంవంక చూసి, డబ్బివ్వదేమోనని తల్లి వుపాయం చెప్పింది.

'ఇంతమంది యింటిమీద బడ్డారు. చేతిలో సమయానికి డబ్బులేదనుకుంటా, అప్పుతెచ్చి యియ్య, నేను వెళ్ళి మీనాన్న చేత ధాన్యం అమ్మించి, నీకు పంపుతాను.' అంటూ మూట బిగించి లేచింది. దోవలో తినేందుకెమైనా చేసుకోవాలి, చేసి పెట్టేవారా? వంటవాడా? యెవరున్నారు అని గొణిగింది.

తల్లి తెచ్చిన గండం గడిచిందిగదా అని గాయత్రి వూపిరి పీల్చుకున్నతె. నర్సింగు హోమ్‌లో చేర్చబడినా మెకి హార్టుఎటాక్ సివియర్‌గా వచ్చిందిట. ఆక్సిజన్ టెంటులో వుంచినా లాభంలేక పోయిందిట. అత్తా, మామా, ఆడబడుచూ, కన్నీళ్ళు కొనగోళ్ళతో చిమ్ముకుంటూ, స్వర్గస్థురాలి గొప్పతనాన్ని పొగడుకుంటూ, ఆమె కట్టెను ప్రైవేటుకార్లో తెచ్చారింటికి.

అత్తగారు సన్నాయినొక్కులు నొక్కిచెంది. మీ ఆలుమగ లిద్దరూ నాస్తికులైతే మేమింకా కాలేదమ్మ. నా చెల్లెలు దైవభక్తి, పాపభీతీ గలది. ఇట్లా హఠాత్తుగా తనువు చాలించిందని విసుక్కొని కసాయివాడి కమ్మేస్తామా, నాచెల్లివి అపరకర్మలు శాస్త్రవిహితంగా జరగాల్సిందే. విధవరాలైతేనేంగాక దానధర్మాలు జరగాల్సిందే.

అవన్నీ తన డబ్బుతో జరగాలిగాబోలు, శాస్త్రంలో అలా వున్నదిగాబోలని గాయత్రి 'హితోస్మి' అన్నది. చేతులెత్తి, కంటికి కానరాదని రాధేకృష్ణుని తలచుకున్నది.

మామగారు సామోపాయం ద్వారా గాయత్రి చేతినించి అయిదువందలు లాగ గలిగాడు, మనిషి బతికేవున్నదని డాక్టరు సర్టిఫికేటు తెచ్చానన్నాడు, టాక్సీడ్రైవర్‌నోరు నొక్కానన్నాడు

కారు కదులుతుండగా పక్కగా నిలబడివున్న గాయత్రికి మామగారు ధర్మోపదేశం చేశాడు.

"మీ అత్తగారి చెల్లెవి స్వంత యింట్లో కర్మలన్నీ యధావిధిగా చేస్తాము. రక్తకూడు తినాలి, అందుకని, పెద్దకర్మనాటికి, అబ్బాయిని బలవంతగా నైనాసరే వప్పించి వెంట బెట్టుకు రావాలి నువ్వు.

ఇంకా పంచపాడవలల్లే అయిదుగురు దూరపుబంధువులున్నారు.

"చచ్చిన ముసలిది యెత్తుకు పోతుందేమో, మా అమ్మాయికి చెక్కలమంట జరమొస్తే, నీ కంటికి మేమానలేదు. మాకేం భోగభాగ్యాలా? టాక్సీలా" అంటూ తలతాటిస్తు పిల్లను బుజానేసుకుని ముగ్గురు నిర్గమించారు.

తక్కినవారు నీకు సూతకమొచ్చింది నువ్వన్నీ ముట్టుకుంటున్నావు, మాకు పనికిరాదు. అని కొరకొరా చూశారు. నిష్ఠూరాలు దొర్లినై. ముద్దుగావున్న చిన్న చిన్న స్టెయిన్ వస్తువులు, చినిగిన దుప్పటిలో మూటగిట్టి, "ఈ ప్లాస్టిక్ బక్కెట్టు పగిలింది నీకు పనికిరాబోదు గాబోలు" అంటే,

'పనికిరాదు తీసుకెళ్ళచ్చు' అన్నది గాయత్రి.

బకెట్లో సామానుంచి పైన తమ పాత గుడ్డలుంచారు. ఆటో వచ్చింది.

"మాకు మీటరు చదవటం రాదు" అన్నారు గాయత్రివేపే చూస్తూ, కారేకావలనలేదని గాయత్రి సంతోషి, ఆటోవాడికిమ్మని వదిహేను రూపాయలు, బందుగురాలి కొంగుకి కట్టింది.

## 6

యెనిమిదేళ్ళ పనిపిల్ల సాయంతో గాయత్రి యిల్లంతా సర్ది కడిగి తుడిచి ఆర్డర్లొపెట్టుకునేప్పటికి వారంపట్టింది. గాద్రేజ్ బీరువా సర్దుతుండగా ప్రేమలేఖ కనిపించిది. అది సుకుమార్ వ్రాసినది, పెళ్ళికి తమవారు అనుమతించలేదని విలపిస్తూ, విరహవేదన వెల్లడిస్తూ ముద్దుగా వ్రాసిన సువర్ణాక్షరాలవి. క్రితంరోజు ఆఫీస్నించి వస్తూ, లేడీ డాక్టరు పద్మజ నర్సింగు హోమ్కెళ్ళి ఆమెను కన్సల్ట్ చేసింది.

'భయందేనికమ్మ? చిన్నా గాయత్రో చిన్నసుకుమారో నీటైమ్ తమకోసం వెచ్చించమంటున్నారు. కాజువల్ లీవ్ పెట్టి రెస్టు తీసుకో' అంటూ వీపుతట్టి పంపేసిందా నడివయస్కురాలు.

సుకుమార్మీది విసుగూ కోపమూ గాలికెగిపోయినై.

"సారీ చెప్పాలి, పాపం, చుట్టాలువెళ్ళిపోయారని తెలుసో తెలియదో" అనుకున్నది. ఉత్తరం చదువుతూ మంచంమీద వాలింది. పనిపిల్ల వాకిట్లో మరోపిల్లతో బెంగాలీలో మాట్లాడు తున్నది.

రాత్రి పడింది, దీపాలు వెలిగినై, ఫాన్ తిరిగింది. గాయత్రికి చలిగా వున్నది, శవాలు వంటిమీదికి లాక్కుంటూ వాకిలివేపు చూస్తే సుకుమార్, పక్కమీది వుత్తరం ఫాన్‌గాలికి కిందబడింది.

సుకుమార్ నవ్వుతూవచ్చి వుత్తరం అందుకున్నాడు. గాయత్రి నిండా ముసుగులాగి అటు తిరిగి పడుకున్నది. అతని వంటివేడి, బరువూవల్ల హాయికలిగినా గాయత్రి ముసుగు తీయలేదు. అతను ముసుగు తీసేశాడు. పక్కనేవున్న ఖూరుగు దూది దిండు మోహంమీద పెట్టుకున్నది. అదిలాగేశాడు, వంగితే నెట్టేసింది.

'పొరుగింటి హాయిరాయిలాగా అయారు, ఆఫీస్‌లోగూడా కానరాలేదు. అక్కడందరూ నన్నుచూడంగానే గుసగుసలాడు తుంటే, వంటిసుఖివి అమ్ముకోకా, అప్పు తీర్చుకోకా నవ్వుల పాలు కమ్మంటారా?'

"యివ్వగలిగినంత డబ్బూ యిస్తున్నా, నా యింట్లో నేను నౌకర్నై అన్నీ అందించాల్సివస్తే సిగ్గువదిలేయక మొహం తప్పించకోనా? నాకు వాడిని చూస్తేనే భయం" అన్నాడు.

ఆలుమగల కలహం అద్దంమీది ఆవగింజలాగా జారి పోయింది. సుకుమార్, ఉత్తరాన్ని భద్రంచేశాడు. నీటుగా వున్న కిచెన్‌లోదూరి, పూరికూరా, చేస్తుంటే, గాయత్రి సేమ్యా ఉప్మా చేసింది. ఒకేప్లేటులో పెట్టుకు తింటున్నారు.

"డబ్బు వదిలితే వదిలిందిగానీ, కొత్త ప్రపంచం చూశాము," అని సుకుమార్ అంటే,

'డబ్బు ప్రాణినిగూడా చూడబోతున్నారు. ఇలా గడ్డం మీసం పెరగనిస్తే, ఆకొత్త ప్రాణి మిమ్మల్ని చూసి, కెవ్వుమని అరవచ్చు.' అన్నది గాయత్రి నవ్వుతూ.

"అందుకా కొత్త అందమొచ్చింది నీకూ?" అన్నాడు.

## 7

అడపాదడపా వచ్చి డబ్బు కోసం దబాయిస్తున్న ఆత్మీయుల్నీ, చుట్టాల్నీ, స్నేహితుల్నీ, నాగరికత అనే టెక్నిక్ వుపయోగించి తప్పించుకుంటూనే, మళ్లా అసలు తమకున్న కల్చర్ని కాపాడుకుంటూ ఆకలకత్తా జీవితంతో కత్తిసాముచేస్తూ వచ్చారు గాయత్రీ సుకుమార్.

వారికి కొడుకు పుట్టాడు, వాడి చిలకపలుకులు, తప్పటడుగులూ, జిలిబిలి నవ్వులూ, చిలిపి చేష్టలూ, వగల యేడ్పులూ చూస్తూ రెండేళ్లు గడిపారు. మనుషులలోని కాలుష్యాన్ని

మరిచాడు. గాయత్రి మళ్ళా నీళ్లు పోసుకున్నది. వరసకు అప్పచెల్లెళ్లము అవుతాము అంటూ తమకు కలకత్తాలో ఉద్యోగాల్చొచ్చైగాని, యెక్కడా వసతిగా వున్న గదులు రెండు దొరకలేదంటూ వచ్చారిద్దరప్పచెల్లెళ్లు. గాయత్రికి వాళ్ళిద్దరూ చాలా దూరపు బంధువులు. సుకుమార్ ఆడవాళ్ళని యిబ్బంది పెట్టరాదని చూశాడు. గాయత్రికి కంపెనీ వుంటుందని చూశాడు, ఆమె డెలివరీకి యింట్లో ఆడతోడు వుంటుందని ఆశించాడు.

అప్పచెల్లెళ్ళిద్దరూ వచ్చి మూడునెలలైనా గదులు దొరకలేదని చింతించలేదు. అనుకోకుండా సుకుమార్ ఫారిన్‌వెళ్లాల్సి వచ్చింది. కంపెనీవారు పంపిస్తున్నారు. టెలివిజన్ మెకానిజమ్, కంప్యూటర్ రిపేరు చేయటం, ఆడియోగ్రాఫ్ మీటర్, కొత్తగా వస్తున్న ఫ్రిజ్ యివన్నీ రిపేర్లకొస్తే చేయటం చేర్చుకు రమ్మని, పంపుతున్నారు. టూర్ ఆరువారాలు, ఆరువారాలే గదా అని గాయత్రిని గూడా రమ్మన్నాడు సుకుమార్.

కబుర్ల పోగుఅయిన కొటుకు మాటలువింటూ కుర్చీలో కూచునివున్నాడు. కొడుకు అతని ఒళ్ళో వున్నాడు.

"డబ్బులేదని చూడకు, నువ్వు గూడారా, నీ అప్పచెల్లెళ్లు వాళ్ళే వండుకు తింటారో, వాళ్ళఆఫీసులకి దగ్గర్లో రూములైనా చూసుకుంటారో అదన్నా తేలుతుంది. అప్పాతేస్తే నేనే తీరుస్తాను" అన్నాడు సుకుమార్.

గాడ్రేజ్ టేబుల్‌మీద గుడ్డలుంచి, ఇస్త్రీచేస్తు నుంచునివున్నది గాయత్రి. సుకుమార్ మాటలకి నవ్వింది.

"మీతో యేదొచ్చినా కష్టమేనండీ, నేనమ్ముతున్నవి, మీరు కొనిపెడితిరి. వెనకోసారి బేపర్వాగా పారేసుకున్నవి కొని పెడితిరి, మీదేపై చేయి అని బుజువయ్యేను. ఇంక అప్పచెల్లెళ్ళ సంగతా? వాళ్ళంటే మీకు చాలా పేృమా గౌరవమూనూ, ఆడకూతు ళ్ళని ఒంటరిగా వెళ్ళనీయరాదని, సినిమాలకూ, షికార్లకూ, పిక్ నిక్‌లకూ, చీకట్లోనూ వెల్తుర్లోనూ చెట్టాపట్టా లేసుకుని తిప్పుతుంటి రి." అని మాతే కళ్ళూ, కొప్పూ పి,ప నవ్వులు ఒలకబోసింది.

సుకుమార్‌కానటన యెంతో ముద్దువచ్చింది కొడుకును కింద దింపిలేచాడు. తాను గుడ్డలు ప్రెస్ చేద్దామనుకుని ఇస్త్రీ పెట్టె అందుకోబోతుండగా పోస్టు వచ్చింది

వాకిట్లోకి వెళ్ళి సంతకంచేసి తెచ్చుకున్నాడు, చింపి చూస్తే, విదేశం వెళ్ళేందుకు కావాల్సిన ఆఖరుకాగితం అందింది.

"పాపం నీఅప్పచెల్లెళ్ళకింకా పెళ్ళిళ్ళుకాలేదు. సినిమాలకి వాటికీపోతే నాదేం పోయిండీ, ఖర్చులు వాళ్ళవేనని, యేదో సరదా పడుతున్నారని వెంటవెళ్ళాను. మునుపటి అనుభవం కన్న యిదిమెరుగ్గా కనబడింది అన్నాడు.

గాయత్రి యిస్త్రీపెట్టె యిచ్చేసి, బల్లపక్కగా వున్న కుర్చీమీద కూచున్నది. అతని జేబులోంచి కాగితం తీసి చదివింది.

"నేరాలేనండీ, మీకాగితాలన్నీ వచ్చేసినై నేను డబ్బు నిలవచేసుకోవాలి. ఈమాటు బిడ్డను పిల్లమీద వదలదలుచుకో లేదు. నర్స్‌ను పెట్టుకోవాలనుకున్నది. ఇప్పుడు నాకూ అబ్బా యికీ పాస్‌పోర్ట్స్ అవీ అర్జంటుగా యెలా సమకూరుతై అవన్నీ తయారయేలోపల మీరు తిరిగి రానేవస్తారు. పోనీ మీ మరదళ్లు వస్తారేమో కనుక్కోనా?" అన్నది నవ్వేస్తూ.

సుకుమారూ నవ్వాడు, కనుక్కో నాకిద్దరు అంగరక్షకులు వుంటారు అన్నాడు.

# 8

ఆరువారాల కల్లా రావాల్సిన సుకుమార్ అయిపూ అంతూ లేడు. ఉత్తరాలుగూడా బంద్ అయితే, కంపెనీ యజమానిని అడిగింది గాయత్రి. మేనేజర్ తలెత్తకుండా,

'యేదో ప్లేన్ తిప్పేశారంటున్నారు. ఒకటి క్రాష్ అయిందంటూన్నారు, మీ అయున్ని యూరప్‌లోగూడా ట్రావెల్ చేసి కంపెనీలు చూసి అక్కడి మేనేజ్‌మెంటూ, కొత్త మోడల్స్ కూడా చూసిరమ్మని వైరిచ్చాం. అందిందో లేదో, నేను ఫోన్ చేసి కనుక్కుంటాను' అని పంపేశాడు గాయత్రిని.

గాయత్రి నేదో నీరసం పీడించ సాగింది. నర్సింగు హోమ్‌కెళ్తే లేడీడాక్టరు చెక్‌చేసి "జబ్బేంలేదు, యేదో ఆందోళన వల్ల అలా వున్నావు, బెడ్ నీకోసం వుంచుతాను" అన్నది.

అప్పుడప్పుడు శలవు వాడేసుకోవటంవల్ల గాయత్రికి శలవు లేకపోయింది. ఆఫీస్‌కి వెళ్ళి పనిచేయలేక పోయింది. జీతనష్టంమీద శలవు శాంక్షన్ చేయించుకున్నది. ఇంటిపట్టున వుంటూ, కొడుకును చూసుకుంటూ, వుత్తరంకోసం యెదురు చూస్తూ, చివరకు నిరాశ చేసుకున్నది. అప్పచెల్లెళ్ళ మాటలూ ప్రవర్తనా గాయత్రిని క్రుంగదీసినై.

టైమ్ అయిదున్నర అయింది. సూర్యుడు కెంపు రంగుకి తిరిగాడు, నిండు సూర్యబింబంమీద నల్లనిమబ్బు, గీతలాగా అడ్డం వచ్చింది. కోపమొస్తే సుకుమార్ తెల్లని మొహం అలాగే అడ్డంగా పడి కదులుతుండేది.

గాయత్రివున్న యింటిపక్కగా ఒకకొత్త మేడలేచింది. దానిలోకి ఆరు కుటుంబాలు అద్దెకుదిగారు. అందులో ఒకటి తెలుగు కుటుంబం. ఆ అమ్మాయిపేరు జానకి, తమ హొరుగున తెలుగువాళ్ళున్నారని తెలుసుకుని చొరవగా వచ్చింది, అతివాగుడు, ఇవ్వని చనవుతానే తీసుకుని, చిల్లరకావాలనో, అప్పుకోసమనో, పత్రికకోసమనో అయినవేళా యింట్లోకి జొరబడుతుంది.

సుకుమార్ వుండగా అతనితోనూ పరిచయం చేసుకున్నది. బజారు వెళ్ళేప్పుడు తనకూ్కడా చెప్పమన్నది, రెండు మూడుసార్లు యేవో తెచ్చిపెట్టాడు కూడానూ సుకుమార్.

523/
శ్రీకాకుళం



గాయత్రి మూడుసూదులతో మేజోళ్ళు అల్లుతున్నది. జానకి వచ్చింది. ఇల్లంతా కలయదిరిగి అల్మర్ రులుపులుతీసి చూసింది. గిన్నెలమీది మూతలుతీసి చూసింది, గాయత్రి కొడుకు ఆనంద్‌ని బుగ్గలుగిల్లి యేడిపించి నవ్వింది.

"నూరునోటుకి చిల్లరకావాలి, ఉన్నదోయ్!" అంటూ వచ్చి గాయత్రికెదురుగా కుర్చీతో కూచున్నది.

'లేదు' అన్నట్టుగా గాయత్రి తల అడ్డంగా తిప్పింది.

'ఆదివారమేగా, శకునపక్షులు రెండూ యేవీ?' అన్నది కాళ్ళాడిస్తూ.

గాయత్రి కళ్లెత్తి చూసి నవ్వింది.

'శలవు పెట్టేయవోయ్, యెందుకైనా మంచిది, నీరసంగా కనబడున్నావు' అని ఉచితసలహా పారేసింది. అంతటితోవూరుకోలేదు.

'వాళ్ళిద్దరూ నీకు సయానా అప్పచెల్లెళ్లేనా? నీపోలికలులేవేం వాళ్లలో?' అని సంభాషణ పొడిగించింది.

'దాయాదులు, బాంధవ్యం చాలా దూరం.'

'ఇంకా పెళ్లిళ్లుకాలేదూ, నీకన్న పెద్దవాళ్లల్లే కనబడతారే?'

'విదేశంలో జాబ్‌కోసం ట్రైచేస్తున్నారుట అక్కడికివెళ్ళి అక్కడే పెళ్లాడి స్థిరపడతారుట.'

ఉద్యోగస్థులుకాబోలు, జీతాలొస్తాయి, వేరే వుండరాదు?

"చిన్నఇల్లు విడిగా దొరకలేదుట "

"అదేంకాదు, మీ ఆలుమగలిద్దరూ మెత్త మెత్తగా వున్నా రని కనిపెట్టారు. అందుకనిక్కడే బైరాయించారు. వాళ్ళవరస నాకేం నచ్చలా నేనైతే యెప్పుడో మెడపట్టి గెంటేదాన్ని." అని లేచినుంచుని, జరీకుచ్చీలు దిద్దుకున్నది. లోపలికిపోయి పౌడరు అరచేతులోకి వంపుకుని, అద్దంలో చూసుకుంటూ చెంపల కూ ముఖానికీ చేతులు రాచుకుని, బొట్టుదిద్దుకుని వచ్చి మళ్లా కూచ్చున్నది.

'మీకెందుకంత బాధకలిగిందీ, వీళ్లిద్దరూ వచ్చాక యిం కెవరూ కొత్తబంధువులు రావటంలేదని సంతోషిస్తున్నా' అన్నది గాయత్రి

"మీరు లేనప్పుడెప్పుడన్నా వస్తినా, వీధిగడపలోనే అటకాయించే, 'యేం కావాలి?' అని 'లేదు' అనేసి, 'యింక మీరు వెళ్ళచ్చు' అని సాగనంపేస్తారిద్దరూ, అంత పెద్దవుద్యోగా లావాళ్లు వెలగబెడుతున్నవీ? యేం జేస్తున్నారేం?"

"అక్క లెక్చరరూ, చెల్లెలు పత్రికా విలేకరి."

జవాబులు సంతృప్తికరంగాలేవనో, లేక లొట్టతేసుకుంటూ మరొకరితో చెప్పుకోదగినంత గొప్పగా లేవనో, జానకి, శావవి మోచనమైన మొసలిలాగా, వచ్చినపని మరిచి వెళ్ళిపోయింది.

'యూషప్రశ్న లేస్తే వేసిందిగాని, చిల్లరివ్వక్కర్లేక పో యింది.' అనుకున్నది గాయత్రి.

దీపాలు వేశారు, యేడుగంటయింది, ఆనంద్ ఆకలి అన్నాడు. టేబిల్‌మీద కూచోబెట్టి అన్నందినిపిస్తున్న గాయత్రి.

అప్పచెల్లెళ్ళిద్దరూ యింటికొచ్చి వచ్చారు. అప్ప పేరే కాశీసుందరి, పెద్దకళ్ళకి రెప్పలమీద గీతలాగా కాటుక పూయటమే గాక కన్ను పెద్దదిగా కనబడాలని కాటుక యెక్కువగా పట్టించింది. కనుబొమ్మలు నల్ల పెన్సిలుతో చిక్కగా వుండేట్టు దిద్దింది. శాటిన్ లంగా, శాటిన్‌బాడీస్ మీద, లేతగులాబి రంగు జార్జెటు చీరా జాకెట్టూ వేసుకున్నది. బాబ్డ్‌జుట్టూ జుట్టు చివర మెలికవూలా, చేతిలో కర్చీఫ్, కుడిచేతికి వాచీ.

'గాయత్రీ నాక్కూడా పెట్టేసెయ్ బల్లమీద ఇదుగో బాత్‌రూమ్‌లో కెళ్ళి వచ్చేస్తున్నా. టెంపరేచర్ తగిలిందో యేమో తలవగిలి పోతున్నది.' హైహీల్సు టక్‌టక్ మనిపిస్తూ కాశి వెళ్లింది.

చెల్లెలు సుమిత్ర అమితయెరుపు, బక్కపలచగా పొట్టిగా వుంటుంది. కందిపోతానేమో నన్నట్టు సుతారంగా, ముద్దుగా మాటాడుతూ అలాగే నడుస్తుంది, పొట్టిదైనా లావైన జడ, దానిని తాకి చూచుకుంటూ వుంటుంది దాని మొదట్లో కొత్తగావచ్చే జడపిన్ను పెట్టుకున్నది. నిలువు బొట్టూ. పెదిమలకు రంగూ. ముదురంగు నైలాను చీరా జాకెట్టూ, ఒకచేతికి అరు గాజులూ, రెండు వుంగరాలూ, రెండో చేతికి వాచీ, మెళ్లో ముత్యాలదండ, కంఠానికి చుట్టి, రెండవ వరస సగందూరం రానిచ్చి, యేనుగ ముడి వేసింది. అకు చెప్పులూ, చేతికి హాండ్‌బ్యాగూ.

"అక్కాయ్! ఈపూట భోజనంలోకి యేంకూర వేశావు? నాకు కూరానారాతో పనిలేదని చెప్పాను గుర్తుందా? ఆవకాయా కందిపొడీ చారూ, అప్పడం వడియం, నెయ్యి, పెరుగూ చాలు. ఇంకేమక్కర్లా, మరకలౌతుందేమో? చీర మార్చుకు రానా" అంటూ కులుకుతూ వెళ్ళింది.

ఆనంద్ స్పూన్‌తో హల్వా తింటున్నాడు. గాయత్రి అప్పచెల్లెళ్లకు అన్నీ అమర్చింది.

అప్పచెల్లెళ్ళిద్దరూ, బల్లముందు, కుర్చీలలో కూచున్నారు. ఆనంద్‌వేపుగా, చూసివచ్చిన సినిమా కథని వ్యాఖ్యానిస్తూ ప్లేట్లు ఖాళీ చేస్తున్నారు.

అదొక పాత యింగ్లీష్ పిక్చర్‌కి నకిలీ, పోనీ అదన్నా బాగా తీశారా అంటే లేదు. లౌసీనూ, స్టంటూ తగలేశారు. ముక్కూ ముక్కూ రాస్తే లౌ అవుతుందా? కళ్లల్లో ఆపలేని తమకం చూపించారా ఎవరూన్నా? ఇంకస్టంటు, స్ప్రింగుమీద నుంచుని ఎగిరితే స్టంటు అవుతుందా, అట్టకత్తి పొడవ గలుగుతుందా? ఫిల్ము తీయటం తనకు చాతైనట్టు యింకెవరికీ చాతకానట్టు తలతిప్పింది కాశీ. గుటుకు గుటుకూ అన్నంమింగేస్తున్నది.

"అబ్బో! హాలివుడ్‌నించి వూడిపడ్డారు డైరెక్టర్ అండ్ కామెరామాన్ కాశీమాతాగారు, నీకు తెలుగు సినిమా నచ్చుతుందన్నానా నేను." సుమిత్ర నేతిగిన్నె ఒంపుకుంటూ అన్నది.

నాలుగేళ్లకో సినిమా చూసే సుమిత్రాదేవికి యేటినకలో యెది అసలో యెలా తెలుస్తుందీ? నాకు తలపట్టి పోయింది. ఇంటిదగ్గర గాయత్రికి డెలివరీ అయిపోయిందేమో, సమయానికి మనిషి సాయంలేదనుకుంటుంది వెళ్ళిపోదాం రా అంటే లేచివస్తేనా? న్యూస్‌రీల్సునించి, జండావందనం వరకూ చూడాలంటావు. కాళి కళ్లెత్తి గాయత్రి వంకచూసింది. తన అదుర్దా గాయత్రికి అర్థమైందా లేదా అని చూసింది.

గాయత్రి అనంద్ చెయ్యామూతీ తుడుస్తున్నది. కాళీ సుందరిపైపు చూడలేదు.

సుమిత్ర ఆశ్చర్యం నటిస్తూ కనుబొమ్మలు పైకెత్తింది.

అప్పుడే డెలివరీ! సుకుమార్ బావపెళ్లి తొమ్మిది నెలలేగా అయిందీ, అయనకు లెఖ్కతెలియదూ? డెలివరీ సమయానికి రాదూ? వాళ్లిద్దరిమధ్యా ప్రేమలేనట్టు మాటాడతావేం? వాళ్లది ప్రేమ వివాహం కాబోలు! లేకపోతే అక్క ప్రెగ్నెంటని బావకి తెలియక రాడంటున్నావా? నువ్వేమంటున్నావో నీకె తెలియాలి, బావ వెళ్లాక అక్క ప్రెగ్నెంటు అయిందని, అ సంగతి అయనకు తెలికరాలేదనీ, అందామనుకున్నా, నువ్వా సంగతి యింత ఖ్లంటుగా అనటం నాగరికతా?

కాళి పెరుగన్నం జురేసుకుంటు నవ్వుతున్నది. నీకు పెద్ద సభ్యత యేడిచిందంటావు. రాత్రిళ్లు పొద్దుపోయి, పని కల్పించుకుని, బావగదిలో దూరటం బాగాలేదు, అని గాయత్రి యెదుట నువ్వు నన్ను అన్నావా లేదా, పేడర్ధాలు తీయటానికి కుయుక్తులు వన్నటానికి నీకు నీవే సాటి, పైకి నంగానాచి.

"నువ్వు రాత్రి పదకొండు గంటలవేళా వాళ్ళ బెడ్‌రూమ్ లో దూరటం బావుందా?" సుమిత్ర దీర్ఘం తీసింది.

"నువ్వు బావ గాయత్రినొదిలేసి, నన్ను పెళ్లి చేసుకుంటా నని మాటిచ్చాడు. అని సినిమా మధ్యలో అనటం బాగుందా?" అంటూ కాశీ నీళ్లగ్లాసందుకున్నది.

"ఆ నోటికి సుద్దీ బద్దంలేదు, వెలగించే వుద్యోగం ఖాయ మన్నాగాలేదు ప్రిన్సిపాల్నో, వైస్‌ఛాన్సెలర్నో అయిపోయి నాననుకుంటుంది కాశీమాతా." సుమిత్రి గాయత్రి వేపుచూసి నవ్వింది.

'వళ్ళు కందుతుందని గాబోలు పక్కమీదినించి లేవవు, అన్నీ కడుపులోవున్న మనిషిచేసి అమరుస్తుంటే సిగ్గన్నారాదు. తిండికి తిమ్మరాజూ పనికి పోతురాజూ. ఆనందకి ఒక్క బొమ్మ గానీ, ఒక్క చొక్కాగానీ కొనిచ్చావా నీచేత్తో?' అంటూ కాశి గ్లాసు యెత్తి మంచినీళ్లు గొంతులో పోసుకున్నది.

సుమిత్రా పెరుగన్నం పూర్తిచేస్తున్నది. బావ రానీ చెపుతా, నీ బండారం బైటపెడతా, అక్కాయికి తోడున్నా నీకు వండి వారుద్దామనీ గాదూ, రూము దొరకకా కాదు.

కాశి రుమాలుతో మూతి అద్దుకుంటూ అన్నది. మాగొప్ప చెల్లెలు! సుమిత్రా డీవీ అక్కాయికి తోడున్నావా? బావరాగానే వేరింటి కాపురం పెలిగిద్దామని చూస్తూ పున్నావా? నువ్వెంత

దాచినా సుకుమార్ నీకు రాసిన వుత్తరాలు దాగుతై? నీవంటి ముచ్చులిన్ని చాలామందిని చూశా.

సుమిత్ర అంతలోనే జలజలా కన్నీళ్ళు రాలుస్తూ, గొంతు వణికిస్తూ అన్నది, 'ఇదెటువంటిదో నీకు తెలియదక్కాయ్!' గాయత్రి ఆనంద్‌ని లేవదీయబోతూ ఆగింది. సుమిత్ర గాజు పళ్లెం యెత్తబోయింది. అది జారింది సమయానికి గాయత్రి రుమాలుతో ముక్కు నలుపుకుంటూ అన్నది.

'పార్క్‌లో దీపాలు వేళా బావను వాటేసుకుని, నా జీత మంతా తెచ్చి నీచేతులో పోస్తాను. నిన్ను విడిచి వుండలేను, మీది నిజమైన పెళ్ళికాదు గదా' అని యిది కిలకిలా యేడవటం నేను కళ్ళారా చూశాను.

కాశీ పక పకా నవ్వుతూ, అది లేడీడాక్టర్ని కన్‌సల్ట్‌చేస్తే డాక్టరేమన్నదో, యిదేం చేసిందో అడుగు గాయత్రీ అనే సి గదిలోకి పరుగెత్తింది.

గాయత్రి నిలబడిపోయింది. ఇదన్నమాట జరిగింది. అందుకనే సుకుమార్ అంతఫ్రీగా, సంతోషంగా పెళ్లిద్దతో తిరగ టానికి ఉత్సాహం చూపేవాడు. ఇంకేవో గుర్తు వస్తుంటే యేమీ అనలేక నిలబడిపోయిన గాయత్రిని, రుసరసలాడుతూ సుమిత్ర దూషించింది.

'అదన్నంటుంటే నీనోరు బడిందా అక్కాయ్! ఈ ఒక్క రాత్రికీ ఓపికపట్టు రేపొద్దున్నే వెళ్లిపోతాను. ఇంట్లో ఒకమూల గా వున్నందుకే యెంత లోకువైనాను.' అంటూ నిజంగా వే యేడిచింది.

కాశీ ముక్కుపుటాలుకదిలిస్తు తీక్షణంగాచూస్తు వచ్చింది.

'మా కాలేజీ లెక్చరర్స్ ముగ్గురం కలిసి వుందామని నిశ్చ యించుకున్నాం. ఇంటి అద్దె మూడు నెలలది అడ్వాన్సుగా యిచ్చి వచ్చాం, చాపకింద నీరులాగా వున్న నీ ముద్దుల చెల్లెల్ని నీ కడుపులో దాచుకో గాయిత్రీ నే రేపే పోతున్నా' అన్నది.

నాలుగు రోజులు గడిచినై, వెళ్లిపోతారుగాబోలని చూస్తే యిద్దలో ఒక్కరు గూడా వెళ్ళలేదు. భోజనానికి మాత్రం రావ టంలేదు, హోటల్లో తి టామన్నారు.

అయిదోనాడు గాయిత్రికి బాగా బడలిక చేసింది. ఒళ్లు నొప్పులు, కడుపులోనొప్పి, నడుంనొప్పి, నర్సింగు హోమ్‌కి వెళ్లివస్తానని అప్పచెల్లెళ్లతో చెప్పింది. వాళ్లిద్దరూ యింట్లో వున్న సమయంలో, ఆనంద్‌ని తీసుకుని వెళ్లిండి.

నర్సింగు హోమ్‌లో రెండు రోజులున్నది. లేడిడాక్టరు "మాయనెప్పులు వచ్చినై, యింకా వారము టైమున్నది" అనటంవల్ల, యింటికి వచ్చేసింది. ఖర్చుకి వెరిచింది.

పొద్దూకేవేళ్ల బండిదిగి, పిల్లవాడి చెయ్యి పట్టుకుని మెట్లు యెక్కితే, యింటితలుపుకి సరికొత్త నవతాళం, సంజకెంజాయ చివరి కిరణంబడి తళ తళలాడింది. మాట నీకి వెళ్లారేవా వచ్చే వేళైందని గాయత్రి తన అప్పచెల్లెళ్ళకోసం యెదురుచూస్తు కూచున్నది. రాలేదు, యేడుపు కావస్తున్నది, పక్కింటి జానకికి తాళంచెవి యిచ్చి వెళ్లారేమోనని వెళ్లింది,

పిల్లవాడితో సహా గాయత్రిని వీధిలోనే నించోబెట్టి ఓరగా తీసిన తలుపుసందున తలబైటబెట్టి, జానకి అన్నది

“తాళంచెవి నాకివ్వలేదండీ మా అందరికీ వినబడేలాగా పెద్దగా జగడమాడుకున్నారిద్దరప్పచెల్లెళ్లూ. అక్కది రవ్వ వుంగరం కనబడలేదట. నిద్రబోతుండగా తీశావు అంటుంది అక్క చెల్లిది ముత్యాలదండ పోయిందిట. పోలీస్‌కి రిపోర్టిస్తానన్నది. మిమ్మల్ని పనిలోంచి తీశారని నాతో అన్నారిద్దరూ. ఇంటి అద్దె యిన్నాళ్ళనించీ వాళ్లే కడుతున్నారటగా!” పిచ్చికుదిరిందా అన్నట్టు వంకరనవ్వు నవ్వింది. నేనానాడే చెప్పానా తోలేయమనీ. అంటూ తలుపు మూసేసుకున్నది. గాయత్రి లోపలికి వచ్చేస్తుందనుకున్నది.

గాయత్రి అచేతనంగా నిలబడింది, తెలివి తెచ్చుకుని తన యింటిముందు కూచుని, కాసేపు నవ్వుకున్నది కాసేపు యేడిచింది, కాసేపు సుకుమార్ని నిందించుకున్నది. చనవు యిచ్చి నెత్తికెక్కించి తనదారి తాను చూసుకున్నాడనుకున్నది.

వీధిన వెళ్ళేవాళ్ళంతా, తనయింటి తాళంవంకా తనవంకా చూస్తూ పోవటంవల్ల, అవమానంగాతోచి, చేతులునెత్తిన బెట్టుకుని 'ద్రౌపదీదేవికి మానరక్షణ చేసినవాడా! ఆమె కన్న యెక్కువ ఆర్తిలో వున్నాను నేను ద్రౌపతి నిండుసభలోకి జుట్టు విరబోసుకుని వచ్చిందిగాని, బిడ్డను కనడానికి సిద్ధంగా వుండి రాలేదు. నాకు నిజంగా నెప్పులు వస్తున్నై. చెమటలు పోస్తున్నై. కళ్ళు చీకట్లు కమ్ముతున్నై. ఇటువంటి పరిస్థిలో వుండటానికి నేను చేసిన నేరమేమిటి? పెద్దల నెదిరించటం నేరమా? అధర్మమా? తెలివితక్కువా? బోల్ ముఖసే, తెరిమనసే దీఖాం

## 9

కాలం యెవరికోసం ఆగుతుంది? దానికెవరిమీద జాలి? వీళ్ళ కష్టంతొలగి పోయేదాకా ఆగిపోదామనుకుంటుందా? కష్టాలు కలకాల ముంటాయా అనుకుంటుందోయేమో, మరి, జరిగిపోతుంది. గడిచిపోతుంది నదీప్రవాహంలాగా వెళ్తుంది.

నర్సింగు హోమ్ జయమానురాలు గాయత్రిని ఒడ్డు పట్టించింది. కాని గాయత్రికి స్వాభిమానం అడ్డువచ్చింది. కంపెనీ మానేజర్ సాయంతో, తనయింటి తాళం తీయించింది, అమ్మగలిగినవన్నీ అమ్మేసింది. డెలివరీ ఖర్చులు, యింటి ఖర్చులు అద్దె అన్నీ పోను యెక్కువగా చేతిలో మిగలలేదు. శలవు అయిపోవచ్చింది. డ్యూటీలోకి వెళ్ళక తప్పదు. యెవరికి సాయంరమ్మని వుత్తరం వ్రాయబుద్ధిగాలేదు. సుకుమార్

వద్దనించి వుత్తరంలేదు. తెలిసినవాళ్ళనడగటానికి నామోషి అనిపించింది. ఒకసత్రంలో వసతిగావున్న రెండు గదులు తీసుకున్నది. డ్యూటీలో చేరబోతున్నానని ఫార్మల్‌గా వుత్తరం కంపెనీ పేరపోస్ట్‌చేసింది.

పుట్టినపాపకి రెండునెలలువెళ్ళి, మూడవనెల, బోర్లాపడుతున్నది. యెడంచేతిమీదకి వత్తిగిల్లి తలయెత్తి చూస్తుంది. అంతలోనే వెల్లకిలాపడి యేడుస్తుంది. ఆనంద్ వచ్చి యెత్తుకోవాలని చూస్తాడు. గలగలలాడే గిలక్కాయ ఆడిస్తాడు. బూరా వూదుతాడు. తల్లిని రమ్మంటాడు.

'అమ్మా! చెల్లాయిని నా కాళ్ళమీద పెట్టు. యేడవదు' అంటాడు. గాయత్రి నవ్వుతూ వచ్చి పాపనుయెత్తి నించోబెట్టిపట్టుకుంటుంది. పాప బోసినవ్వు నవ్వుతుంది.

“ఇప్పటినించే యెంత తొందరే నీకూ. కదలకుండా పడుకుని వుండలేవూ? బోర్లపడాలి, పాకాలి, పారాడాలి, నడక నేర్వాలి. బతకాలి, బట్టకట్టాలి, ప్రేమలో పడాలి, అగచాట్లు పడాలి, అప్పులుపాలు కావాలి.” అంటూ ముద్దులాడింది.

“ప్రేమలో మాత్రం పడకమ్మా, సత్రంలో వుండాల్సి వచ్చేనూ, ప్రేమించిన వాడేటో వుడాయించెనూ” అన్నది.

పాప తల్లినిచూసి పిచ్చిదానా అన్నట్టు నవ్వింది.

పిల్లలిద్దరూ యింత ఆనందం కలిగిస్తున్నా గాయత్రికి దిక్కు తోచటంలేదు. అప్పుడే వారంరోజులనించీ, మతేరియా వస్తున్నది తనకు. వీలిద్దర్నీ ఆయా కప్పగించినా, శిశువిహార్లో వుంచినా డబ్బు కావాలి. డ్యూటీలో వున్నప్పుడు జ్వరంవస్తే పని వదిలేసి రానిస్తారా? సిగ్గువిడిచి తనవారికి తనస్థితి వ్రాయగలదా తానూ.

ఇన్నిసార్లు ఆర్తనాదం విన్నవాడు .. అలా ఆలోచిస్తూ కళ్లు మూసుకున్నది, తమ పక్కయింటి అబ్బాయి పరీక్షతప్పినప్పుడల్లా రికార్డుపెట్టి వినేవాడు తమాషాగా, తనకూ యీ పరీక్షలు వదలవా? ఇలా యెన్ని నెగ్గాలి? వెనుకటి మనోబలం శరీరబలం వున్నవా?

గదితలుపు మీద వేళ్లకణుపుల చప్పుడు.

"యెవరు?" అన్నది.

మళ్లా అదేచప్పుడు, ఆ చప్పుడు బాగా పరిచితమైంది.

గుండె దడదడా కొట్టుకున్నది, కాళ్లు తడబడుతూ వెళ్ళి గడియ తీసింది, ఒక రెక్కమాత్రం తీసింది. పన్నెండుగంటల వేళా, పట్టపగలు వచ్చిన మనిషిని యెలా గుర్తు పట్టకుండా వుండగలదు? అతడు చిక్కి శల్యమౌగాక, గడ్డం పెరిగినా, మీసం పెంచినా, తల నెరిగివున్నా మరుపు రాదు.

గాయత్రికి యెన్నో గుర్తువచ్చినై, వాయువు వేగం కంటె మనోవేగం యింకా గొప్పది. ముందు కోపంవచ్చింది. దాని వెనకాల రోషంవచ్చింది, వెనక్కు అడుగులేసింది.

చేతులో సూట్ కేసుతో లోపలికడుగేసిన మనిషి నిలబడి పోయాడు, మాసినబట్టలు, చెరిగినతల, బక్కచిక్కి పారి పోయిన గాయత్రిని రెప్ప వేయకచూశాడు, ముందుకడుగు వేసేప్పటికి గాయత్రి చెయ్యిజాపి వారిచింది.

"గాయత్రీ!!!"

"మీరు, మీరు, మీరు పొరపడ్డారు. దయచేసి...." వెనక తలుపు బూటు కాలితో తన్ని, సూట్ కేస్ కిందవదిలి, అమాంతం గా వచ్చి, పడిపోతున్న గాయత్రిని పట్టుకున్నాడు సుకుమార్ ఇద్దరూ చాపమీద కూలబడ్డారు. తన ఆరోప్రాణాన్ని వళ్లంతా తడిమి చూసుకున్నాడు సుకుమార్. పక్కనేవున్న పిల్లల్ని యిద్దర్నీ చూశాడు. గదంతా తారకలయచూశాడు, అల్మరలో తన పోర్ట్రెయిట్.

గాయత్రి చెప్పలు నిమురుతూ, జుట్టు సవరిస్తూ, చిరు నవ్వు నవ్వుతూ విచారం వెల్లడించాడు సుకుమార్.

'ఆపావేం? దయచెయ్యనా? యేం నేరం చేశావని వుత్త రం రాయుబుద్ధిగాలేదు నీకు? కంపెనీ వాళబ్ చేస్తే, నేనేమైందీ తెలిసేదిగా?' అన్నాడు.

గాయత్రి కేమీ అంతుబట్టలేదు. తాను వుత్తరాలు వ్రాస్తే జవాబులేవీ? తన అప్పచెల్లెళ్లకు వ్రాసినట్టు అర్థమైంది. తన మీద మనసు విరిగి పోయిందనుకున్నది. తన జాబులేమైనట్టు ఈ మాయ అతనే విప్పాలని చూస్తున్నది.

ఆనంద్ లేచి తండ్రిదగ్గరకి వచ్చాడు, వాడిని ఒళ్లోకూచో బెట్టుకుని సుకుమార్ గాయత్రివేపే చూస్తు నవ్వుతున్నాడు.

'మాటాడవేం? నన్నింకా గుర్తు పట్టలేదా? సుకుమార్ని నువ్వు పనిచేసే కంపెనీలో మెకానిక్ని. నీ చేతిసంచీ, మెళ్లో గొలుసూ, జీతమంతా పోయినరోజున, నకిలిగొలుసు కొని ప్రపోజ్ చేస్తే, నామీద కనికరించావు"'

అప్పటికి గాయత్రి నవ్వగలిగింది, కళ్లు తడి అయిపై.

'మూడురోజులు కలకత్తా అంతా గాలించి, నిన్నునీపిల్లల్ని పట్టుకుంటే, పొరపాటు పడ్డానంటావా? నేను పొరపాటు పడ్డాననుకుందామన్నా నా ఫొటో, యిది నాయిల్లేనని చెపుతున్నది. యేమంటావు?' అన్నాడు.

గాయత్రి పాపనందిస్తే, తన ప్రతిబింబాన్ని అందుకున్నాడు.

'యూరప్లో పర్యటిస్తున్నప్పుడు, నీ లవ్వరుకి ప్రమాదం జరిగింది. విమానం నేలమీదికి వాలుతూ దెబ్బతిన్నది. నీ యజమానుకి ఫ్రాక్చరైందని హాస్పటల్లో ఆరువారాలుంచారు. ఇంటికీ, కంపెనీకీ వైరిచ్చామన్నారు. అదీ అందలేదా, కనీసం యెక్కడదెబ్బలు తగిలిపై అనన్నా అడగవే? ఇదేనా లవు? నిందా నిష్ఠూరమూ, సత్రంలో కెందుకొచ్చిందోననే సందేహమూ వెల్లడిఅయేట్లు నిదానంగా అన్నాడు.

అప్పటికి గాయత్రీ నవ్వగలిగింది, అతని హస్తవాసి యెటువంటిదో మరి, అతను తనవళ్ళు నిమ్మళంగానే నీరసమంతా పోయి యెక్కడలేని బలమూ చేకూరింది. అతని నవ్వువెన్నెలలు తన మనస్సుమీద కురిశాక కుంగిపోయిన, ముడచుకుపోయిన తన మనసు విప్పారింది, చల్లనిగాలికి యిటూ అటూ వూగే పూవులాగా వూగింది.

'నేను వుత్తరాలు వ్రాశాను. జవాబులులేవు, కంపెనీ మేనేజరుగారు యింటికివచ్చి యేరోజువార్తలు ఆరోజు చెపేతారా? ఇయనా వూళ్ళో లేరన్నారు. ఫోన్‌చేస్తే, యెవరూ పలకలేదు, మీరునా అప్పచెల్లిళ్ళకి వ్రాయగలిగారు గాని నాకు వ్రాయలేక పోయారనుకున్నాను. ఇంత దయాశాలి అయిన సుకుమార్ని విదేశంలో యేసుకుమారి మెడ వాటేసుకుని వదలలేదో అని సరిపెట్టుకున్నాను. బెంగ పెట్టుకోవలసిన నేనుండగా యింట్లో వున్న యిద్దరప్పచెల్లెళ్లు రోజూ తలవాకిట్లో నిలబడి యెదురు తెన్నులు చూస్తూ, నిట్టూర్పులు విడుస్తూ, యింకా రాలేదు, యింకా రాలేదని యేడిచారు.'

వినోదంగానూ, కుతూహలం కలిగించేట్టుగానూ వున్న ఆ మాటలను సుకుమార్, పెదవి విప్పకుండా నవ్వుమొహంతో విన్నాడు. తన వళ్లోవున్న అమాయికమైన బిడ్డల మొహం చూశాడు. అతనికి గాయత్రిగూడా ఒంచుమించు అలాగే కనిపించింది. పిల్లలని కిందవుంచి లేచాడు. సూట్‌కేస్ తెచ్చి వోపెన్ చేశాడు, వాటర్‌ప్రూఫ్ రిస్ట్‌వాచీ గాయత్రిచేతికి వుంచుతూ అన్నాడు.

రాధే కృష్ణ! బోల్ ముఖ్ సే!

"యేది చూసినా, యేదివిన్నా నమ్మేస్తావన్న మాట, అంతేనా నీ ప్రేమలోతు. కంటికి కనబడనిది చెవికి వినబడనివీ కొన్ని సత్యాలుంటాయి. వాటిని తెలుసుకోగలగాలి."

కీ యిచ్చి వదిలితే యెగిరి తిరిగి కిందవాలే విమానం కూర్చి కీ యిచ్చి వదిలాడు. ఆనంద్ యెంతో ఆశ్చర్యంతో అది యెడుపుపోతే అటు కళ్ళు తిప్పుతూ నిలబడి ఆనందించాడు,

కూతుర్ని యెత్తి ముద్దులు కురిపించి, గాలివూదితే వుబ్బి తయారయే రంగుల కుందేలు చేతుల్లో వుంచి, కింద పడుకో బెట్టాడు, గాయత్రి సరసనచేరి, బుజంచుట్టూ చేయి తిప్పి అన్నాడు.

"నా పుత్తరాలూ, నీ పుత్తరాలూ చింపుతూ, దొంగ పుత్తరాలు సృష్టిస్తూ రాక్షస మాయలుచేసి నీకు చికాకు కలిగించిన నీ అప్పచెల్లెళ్లెక్కడున్నారో తెలుసా?'

"యెక్కడున్నారూ?" అన్నది.

'అప్ప కాశీమాత ఫోర్జరీ నేరంకింద కస్టడీలో వున్నది. ఆమె సర్టిఫికేట్ అమెది కాదుట. నకలు జాబులు, నకలు నగలూ వుంచి అసలువి మాయంచేయగల శక్తి స్వరూపిణీట ఇంక చెల్లెమ్మ వుద్యోగం గాలిప్పిస్తాననీ, పెళ్ళికొడుకుల్ని కుదురుస్తాననీ, డబ్బు లాగిందట. అదొకరకమైన సోసల్ వర్క్ అన్నమాట వాళ్ళడబ్బు వాళ్ళకియ్యమనీ లేదా జైల్లో కూచోమనీ ఛాయిస్ యిచ్చారట డబ్బు పోగొట్టుకున్న వాళ్ళు. చెల్లెమ్మ రెండోదానికే అంగీకరించిందట.'

'మీద. తా కల్పన, అన్ని వివరాలెలా తెలుసు' గాయత్రి కళ్లూ తలా తిప్పుతూ నవ్వింది.

'నిన్ను పట్టమని సి.ఐ.డీలని పెడితే, వాళ్ళని గురించి వార్త పట్టుకొచ్చారు పిచ్చి సన్యాసులు. నీవల్లే నే వాళ్ళుగూడా నేను వాళ్ళ లవ్వర్ని అనుకున్నారు. నిన్ను నేనే పట్టుకున్నాను. నాకు పారితోషికమేదీ?' అంటూ వశపరుచున్నాడు.

# 10

"లోకానికుత్తుత్త దీపావళీ, మాకు మాత్రము దివ్యదీపావళీ" సుకుమార్ ఆనంద్‌చేత తీగలుకావిస్తూ పాడాడు. ఆనాడే కూతురికి అరుణ అని పేరుపెట్టాడు.

మంచి వసతిగా వున్నయింట్లో, రాధాకృష్ణుల ముందు దీపపు ప్రమిదలు వెలిగించింది గాయత్రి. తక్కిన దీపాలన్నీ పనిపిల్ల వెరిగిస్తున్నది.

సుకుమార్ తెచ్చిన టీపురికార్డ్‌మీద, పాతపాట తన్మయత్వంతో వింటూ, ప్రసాదం, పాయసం పాపనోటికి అందిస్తున్నది గాయత్రీ, సుకుమార్ వచ్చాడు.

'మనకి ప్రపంచజ్ఞానం అలవడాలని, రాధే కృష్ణుడు కొంత మందిని మనింటికి పంపుతూ వుంటాడు' అన్నాడు.

ఆకాన్నంటీ జ్యోతుల్ని విరజిమ్ముతున్న, చిచ్చుబుడ్ల వంక గాయత్రి ఆనందంగా చూసింది.

-[*]-